ఈనాడు కడప

మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు



రాజంపేట: కేరింతల్లో తెదేపా కార్యకర్తలు

గెలుపు సంబరం

నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ కార్యకర్తలు పచ్చజెండాలు చేతబట్టి జిల్లా వ్యాప్తంగా సంబరాలు జరుపుకొన్నారు. మిఠాయిలు పంచుకున్నారు. కేకులు కట్ చేసి పంచిపెట్టారు.



3లో

'వాడుక'తోనే.. అమ్మభాషకు వేడుక !

వేట సమాప్తం.. వేటు సశేషం!

- గండికోట ముంపులో అక్రమాలపై పూర్తయిన ప్రత్యేక విచారణ
- ఆధారాలతో ప్రభుత్వానికి చేరిన సమగ్ర నివేదిక
- అడుగడుగునా అవినీతి.. అదుపు తప్పిన 'అధికారం'
- రికవరీ, క్రిమినల్ కేసులకు అవకాశం
- బాధ్యుల్లో తహసీల్దార్లు, ఉపాధ్యాయులు



ఈనాడు, కడప

దర్యాప్తు వేట సమాప్తమైంది.. వేటు సశేషంగా మిగిలింది.. అడ్డదారిలో సొమ్ము చేసుకోవాలన్న కొందరు అధికారుల అత్యాశ, అడ్డంగా వెనకేసుకునేందుకు 'అదుపు' తప్పి సాగించిన అధికార దుర్వినియోగం.. కారణాలు ఏవైనా కపటనీతిని ప్రదర్శించి సాగించిన గండికోట ముంపులోని అక్రమాల పర్వంలో అవినీతి ఆనుపానులు ఆధారాలు సహా బయటపడ్డాయి.. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అలక్ష్యం.. పునరావాసం లెక్కల్లో హస్తలాఘవం ప్రదర్శించి పక్కాగా సొమ్మును పక్కదారి పట్టించిన తీరుతెన్నులు అధికారుల విచారణలో బహిర్గతమయ్యాయి.. తప్పుడు పేర్లతో చెక్కులను మంజూరు చేయడం నుంచి అనర్హులకూ అడ్డంగా కట్టబెట్టడం వరకు అనేక రీతుల్లో సాగిన అవినీతి దందాపై 'ఈనాడు'లో వరస కథనాలు ప్రచురితం కావడం తెలిసిందే. ఓ దశలో ఆ కథనాలు అక్రమార్కుల

- మిగతా 7లో

మత్తు డ్రైవర్లకు జైలుశిక్ష



- మద్యం తాగి నడిపిన ఆరుగురికి 10 రోజుల శిక్ష
- మరొకరికి 15 రోజులు జైలు
- ఒక్కొక్కరికి రూ.2 వేల అపరాధ రుసుం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే

మద్యం తాగి వాహనాలు నడుపుతూ దొరికే వారికి మూడు రోజులు జైలు శిక్ష లేదా రూ.3 వేలు అపరాధ రుసుం విధించేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు దొరికితే 10 లేదా 15 రోజులు జైలు శిక్ష, రూ.2 వేలు అపరాధ రుసుం విధిస్తున్నారు. మద్యం తాగి పోలీసుల బ్రీతింగ్ ఆనలైజర్‌లో దొరికిపోయిన వారిని సోమవారం పోలీసులు కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్

- మిగతా 7లో

చెల్లని పత్రం

- 10-1 అడంగల్
- పేరుకే ఎలక్ట్రానిక్ పట్టా
- ఆశయం బాగున్నా అమలేదీ..
- తిరస్కరిస్తున్న బ్యాంకులు



సమాజంలోని అన్ని వర్గాలకు విస్తృత సేవలందించే రెవెన్యూ విభాగం ఆధునికత సంతరించుకుంటోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సేవలను విస్తృతం చేస్తున్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాల జారీలో అవసరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఎక్కువగా ఈ విభాగంలో అవినీతికి ఆస్కారం కలిగించే భూముల పట్టాదారు పాసుపుస్తకాల విషయంలో కూడా ఆశించిన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతానికైతే తీసుకొచ్చిన మార్పుల్లో కొన్నింటిపై స్పష్టత లేకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు కామసముద్రానికి చెందిన శేషారెడ్డి. ముఖ్యమంత్రి విడుదల చేసిన ఎలక్ట్రానిక్ పట్టాదారు పత్రంతో రుణం పొందవచ్చని ఆశించారు. తనకున్న మూడు ఎకరాల పొలానికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాన్ని పోగొట్టుకున్నారు. దీంతో నూతనంగా రూ.25లతో మీసేవ కేంద్రంలో ఇస్తున్న ఎలక్ట్రానిక్ పట్టాదారు పత్రాన్ని బద్వేలు మీసేవ నుంచి పొందారు. కామసముద్రం పరిధిలోని బద్వేలులోని ఒక బ్యాంకుకు ఎలక్ట్రానిక్ పట్టాదారు పత్రం తీసుకెళ్లగా అధికారులు చెల్లదని తేల్చిచెప్పారు. ఈ-పట్టాదారు పాసు పుస్తకం కావాలని లేకుంటే రుణం ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ పత్రం దేనికీ ఉపయోగపడదని తెలుసుకున్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అట్లూరు, న్యూస్‌టుడే

జిల్లాలో పట్టాదారుల సంఖ్య 4,89,882. రైతుల పేర్లు, ఆధార్, సర్వే సంఖ్యలకు సంబంధించిన క్షేత్రపటాలు మీభూమి, మీసేవల ద్వారా రైతులకు అంతర్జాలంలో అందుబాటులో ఉంచారు. ఇదో శుభపరిణామం. రైతులు ఎప్పుడైనా చరవాణుల్లోనూ వాటిని పరిశీలించుకునే వెసులుబాటుంది. సర్వే, బ్యాంకు ఖాతా సంఖ్య, ఆధార్ లేదా రైతుల పేర్లు ద్వారా కూడా భూముల వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. ఈ నెల 5వతేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 10 నిమిషాల వ్యవధిలో రూ.25లకే ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసు పుస్తకాన్ని మీసేవల కేంద్రాల నుంచి తీసుకునే సదుపాయాన్ని రైతులకు

- మిగతా 7లో

రోడ్డు ప్రమాదంలో విద్యుత్తు ఉద్యోగి దుర్మరణం

లింగాల, న్యూస్‌టుడే: విధులకు వెళ్తున్న విద్యుత్తు ఉద్యోగి సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో విద్యుత్తు శాఖలో విషాదం నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం పులివెందుల పట్టణానికి చెందిన బండి రామారావు(55) లింగాల విద్యుత్తు ఉపకేంద్రంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం పులివెందులలోని తన ఇంటి నుంచి ద్విచక్ర వాహనంలో బయలు దేరిన రామారావు ఇప్పట్ల భారతి సంచుల ప్యాక్టరీ సమీపంలోకి రాగానే లింగాల నుంచి పులివెందులకు వెళ్తున్న ఐచర్ వాహనం ఢీకొట్టడంతో దూరంగా ఎగిరిపడ్డాడు. దీంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు, విద్యుత్తు ఉద్యోగులు మృతదేహాన్ని పంచనామా కోసం పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈయన గతంతో గుణక నపల్లె, చిన్నకుడాల, వెలిదండ్ల లైన్‌మెన్‌గా సేవలందించారు. మృతునికి భార్య నాగేశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. తహసీల్దారు ఖాసీం ఘటన వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. సమాచారం తెలియగానే విద్యుత్తు ఏడీ రాము, నాగరాజు, ఏఈలు పద్మనాభుడు, జగదీశ్‌రెడ్డిలు మృతుని కుటుంబీకులను ఓదార్చారు. ఏఎస్సై విష్ణువర్ధనరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



ఘటనాస్థలంలో మృతి చెందిన రామారావు, విలపిస్తున్న భార్య

పలు మండలాల్లో వర్షం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని పలు మండలాల్లోల ఓ మోస్తారు వర్షం కురిసింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకూ కడపలో 2.2 మి.మీ., పెండ్లిమర్రి 5.2, సీకేదిన్నె 4.6, సిద్ధవటం 10.2, పులివెందుల 6.2, లింగాల 3.4, వేముల 3.2, తొండూరు 6.8, సింహాద్రిపురం 4.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

యోవేవిలో నిరసన

యోవేవి (కడప), న్యూస్‌టుడే : యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలు నకిలీ పత్రాలతో అనుమతి పొందడంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయలసీమ విద్యార్థి వేదిక (రావివే) ఆధ్వర్యంలో యోవేవి ప్రధాన ముఖద్వారం వద్ద నిరన దీక్షను చేపట్టారు. కార్యక్రమంలో రావివే జిల్లా కన్వీనర్ నాగార్జున మాట్లాడుతూ అక్రమాలు చేసిన కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పారదర్శకంగా అఫిలియేషన్ నిర్వహించి యోవేవి భవిష్యత్తును కాపాడాలని కోరారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యోవేవి కన్వీనర్ భరత్, బాలాజీనాయక్, రావివే సభ్యులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులకు వివాహిత బలి

భర్త, అత్తమామలపై కేసు నమోదు ★ ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : అధిక వరకట్న వేధింపులకు వివాహిత బలైంది. భర్త, అత్తమామలు పెట్టే వేధింపులు భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కడప రిమ్స్ ఠాణా పరిధిలోని పుట్లంపల్లెలో జరిగింది. ఘటనా స్థలాన్ని రిమ్స్ సీఐ మోహన్‌ప్రసాద్ పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం రిమ్స్‌కు తరలించారు. రిమ్స్ సీఐ వివరాల మేరకు.. చెన్నూరు మండలం ఓబులంపల్లెకు చెందిన వసుంధర(22)కు కడప పుట్లంపల్లెకు చెందిన కల్యాణ్‌కుమార్‌తో ఐదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి వెంకట సుబ్బయ్య(4), వెంకట తేజస్విని(2) అనే ఇద్దరు పిల్లలు న్నారు. కల్యాణ్‌కుమార్ రియల్‌ఎస్టేట్‌కు చెందిన ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తుండేవాడు. వివాహ సమయంలో రూ.50 వేలు నగదు, లక్ష రూపాయలు విలువ చేసే బంగారు నగలు ఇచ్చారు. ఇటీవల కాలం నుంచి కల్యాణ్‌కుమార్ ఏ పని చేసేవాడు కాదు. అదనపు కట్నం కోసమని వసుంధరను భర్త, అత్తమామలు వేధింపులకు గురి చేసేవారు. పది రోజుల కిందట వసుంధర తల్లికి ఫోన్ చేసి మాట్లాడింది. కొద్ది రోజుల నుంచి ఇంట్లో అదనపు కట్నం కోసం గొడవలు జరుగుతున్నాయని తెలిపింది. చివరికి వేధింపులు భరించలేక వసుంధర ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అత్త సరస్వతి విషయాన్ని ఫోన్‌లో వసుంధర సోదరుడు వెంకటేష్‌కు చెప్పింది. వెంటనే మృతురాలి సోదరుడు, తల్లి పుట్లంపల్లెకు చేరుకున్నారు. మృతురాలి తల్లి బిడ్డ శవంపై పడి కన్నీరుమున్నీరుగా విలపించింది. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తల్లి, సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త సరస్వతి, మామ సుబ్బరాయుడులపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. శవపరీక్షలో హత్య అని తెలిస్తే హత్య కేసు నమోదు చేస్తామని సీఐ మోహన్‌ప్రసాద్ తెలిపారు.



ఆత్మహత్యకు పాల్పడిన వసుంధర

హత్య కేసులపై సమాచారం అందిస్తే
రూ.25వేల నగదు బహుమతి

దువ్వూరు, న్యూస్‌టుడే: హత్య కేసులకు సంబంధించి సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి రూ.25వేల నగదు బహుమతిని అందజేయనున్నట్లు గ్రామీణ సీఐ హనుమంత నాయక్ తెలిపారు. సోమవారం దువ్వూరు పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. దువ్వూరు మండల పరిధిలోని ఐ.బయనపల్లె సమీపంలో జెరగల వంక బ్రిడ్జి కింద ఈ ఏడాది ఏప్రిల్ 26న వ్యక్తిని హత్యచేసి ముఖంపై రసాయనాలు చల్లి కాల్చివేసి ఆనవాళ్లు కనుక్కోకుండా హత్య చేశారన్నారు. అలాగే ఖాజీపేట మండలంలో గతేడాది జూన్ 29న దుంపలగట్టు బ్రిడ్జి దగ్గర 32-36 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తి హత్యకు గురయ్యాడన్నారు. అలాగే 2016 నవంబరు 17న ఆంజనేయపురం బ్రిడ్జి దగ్గర 40-42 సంవత్సరాల వయసున్న వ్యక్తి హత్యకు గురయ్యాడని చెప్పారు. ఈ హత్యలను ఎవరు చేశారు, హత్యకు గురైన వ్యక్తులు ఎవరనేది కూడా తెలియరాలేదన్నారు. కావున ఈ హత్యలపై సమాచారం తెలిస్తే చెప్పాలని వారి వివరాలను పూర్తిగా గోప్యత పాటించి, రూ.25వేల నగదు అందిస్తామని ప్రకటించారు. సమాచారం అందించే వ్యక్తులను కేసుల్లో సాక్షులుగా పరిగణించమని సమాచారం అందిస్తేచాలన్నారు. ఈ ప్రదేశాలను నిత్యం చూసేవారే ఈ హత్యలు చేసి ఉంటారని భావిస్తున్నామని, దర్యాప్తు చేపడుతున్నామని ప్రజలకు సమాచారం తెలిస్తే 9440796956 నెంబరుకు సమాచారం తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై ఎ.విద్యాసాగర్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న గ్రామీణ సీఐ హనుమంతనాయక్

రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : ఆత్మహత్యలు చేసుకున్న రెండు రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల మొత్తాన్ని విడుల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. తొండూరు మండలం బోడివారిపల్లెకు చెందిన దేవిరెడ్డి గురివిరెడ్డి మృతి చెందారు. మృత రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.5 క్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చింది. మైదుకూరు మండలం ముద్దిరెడ్డి పల్లెకు చెందిన డి.వెంకటేశు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ రైతు కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చింది.

వ్యక్తి ఆత్మహత్య

పులివెందుల, న్యూస్‌టుడే: స్థానిక జయమ్మకాలనీలో నివసిస్తున్న చిన్నకోట్ల మోహన్(28) ఆదివారం రాత్రి తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం వేముల మండలం పరిసరాల్లో ఉన్న యురేనియం ఫ్యాక్టరీలో కాంట్రాక్టు పద్ధతిలో చిన్నకోట్ల మోహన్ కూలీ పనిచేసుకుంటూ వచ్చే వేతనంతో భార్య లక్ష్మీదేవి, పిల్లలతో కలసి జీవించేవాడు. మద్యానికి బానిసై ప్రతి రోజూ మద్యం సేవించి భార్యతో గొడవ పడడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి మద్యం సేవించి భార్యతో గొడవ పడ్డాడు. అతని వేధింపులు తాళలేక కాలనీ సమీపంలో ఉండే మామ గంగులయ్య ఇంటికెళ్లి ఆమె జరిగిన విషయం చెప్పింది. దీంతో మద్యం సేవించి భార్యతో గొడవ పడడం సిగ్గుగా లేదని కొడుకైన మోహన్‌ను మందలించాడు. దీంతో తాగిన మత్తులో ఇంట్లో ఎవరూలేని సమయంలో మోహన్ ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు ఉరి తాడు తప్పించి నేరుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపీనాథ్‌రెడ్డి చెప్పారు.



మృతి చెందిన మోహన్

వరకట్న వేధింపుల కేసులో జైలు శిక్ష

★ భర్త, అత్తమామలకు రెండేళ్ల కఠిన కారాగారం
★ ఒక్కొక్కరికి రూ.3 వేల జరిమానా విధించిన కోర్టు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : వరకట్న వేధింపుల కేసులో కడప కోర్టు భర్త, అత్తమామలకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.3 వేల జరిమానా విధించినట్లు మహిళా ఠాణా డీఎస్పీ వాసుదేవన్ తెలిపారు. డీఎస్పీ వెల్లడించిన వివరాల మేరకు.. కడప రవీంద్రనగర్‌కు చెందిన సయ్యద్ యాస్మిన్‌కు రాజంపేటకు చెందిన అబ్దుల్ మునాఫ్‌తో 2008లో వివాహమైంది. వివాహ సమయంలో కట్నకానుకల కింద 20 తులాల బంగారు నగలు, లక్ష రూపాయలు నగదు, రూ.50 వేలు విలువ చేసే సామగ్రిని ఇచ్చారు. వీరికి ఒక బాబు ఉన్నాడు. అబ్దుల్ మునాఫ్ కువైట్‌లో ఉండేవాడు. భర్త, అత్తమామ, బావలు మరో రూ.5 లక్షలు అధిక కట్నం తీసుకుని రావాలని, లేదంటే తమ అబ్బాయికి రూ.10 లక్షలు కట్నం ఇచ్చేవారితో మళ్లీ వివాహం చేస్తామంటు సయ్యద్ యాస్మిన్‌ను వేధింపులకు గురి చేసేవారు. మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టేవారు. వేధింపులు భరించలేక 2013లో సయ్యద్‌యాస్మిన్ మహిళా ఠాణాలో భర్త, అత్తమామలు జహరున్నీసా, మహమ్మద్ బాషా, బావలపై ఫిర్యాదు చేశారు. అప్పుడు నలుగురిపై అధిక వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి 2013 జనవరి 17న భర్తను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా బెయిల్‌పై బయటికి వచ్చారు. అప్పటి నుంచి కేసు వాయిదాలు నడుస్తోంది. సోమవారం కేసు మెజిస్ట్రేట్ అశోక్‌కుమార్ వద్దకు రాగా ఆయన కేసు పూర్వాపరాలను పరిశీలించారు. విచారణలో అధిక వరకట్నం కోసం వేధించినట్లు రుజువు కావడంతో భర్త అబ్దుల్ మునాఫ్, అత్తమామలకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా కట్టకపోతే రెండు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని చెప్పినట్లు డీఎస్పీ చెప్పారు.

ముఖం చాటేసిన రక్తసంబంధీకులు

రెండు మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన మేము సైతం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : రక్తసంబంధీకులు అందరూ ఉండీ.. అనాథ శవాలుగా మిగిలారు.. అంత్యక్రియలు చేసేందుకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదు.. చివరకు మేము సైతం సభ్యులు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఇదేనా రక్తసంబంధమంటే అని సమాజం ప్రశ్నిస్తోంది. నెల్లూరుకు చెందిన శీను(35) అనే వ్యక్తి పనిపై కడపకు వచ్చాడు. అతను కడపలో మృతి చెందాడు. అతని మృతదేహాన్ని రిమ్స్‌లోని శవాగారానికి తరలించారు. అతని బంధువుల, రక్తసంబంధీకులు మైదుకూరులో ఉన్నారు. వారికి సమాచారమిచ్చారు. వారు వచ్చి చూసి వెళ్లారే తప్పా అంత్యక్రియలు చేసేందుకు ముందుకు రాలేదు. గుర్రమ్మ(50) అనే మహిళ కూడా మృతి చెందింది. ఆమెకు అందరూ ఉన్నారు. మృతదేహాన్ని చేసి పరాయి వ్యక్తుల్లా వెళ్లిపోయారు. అంత్యక్రియలు చేయమని సూచిస్తే లేనిపోని కారణాలు చెప్పి అక్కడ నుంచి తప్పుకొన్నారు. మేము సైతం సభ్యులు ముందుకు వచ్చి రెండు శవాలకు అంత్యక్రియలు చేశారు.



రెండు అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న మేముసైతం సభ్యులు

ప్రజల కోసమే పోలీసుశాఖ ఉంది

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రజలకు రక్షణ కల్పించేందుకు వారి సమస్యలను పరిష్కరించేందుకు పోలీసుశాఖ ఉందని జిల్లా పోలీసు అధికారి బాబుజీ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి బాధితులు వచ్చి వారి సమస్యలను ఎస్పీకి వినతి పత్రం రూపంలో అందించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి నుంచి సంబంధిత ఠాణాలకు వెళ్లే కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా మహిళ కేసులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. బాధితులను పదే పదే ఠాణాల చుట్టు తిప్పించుకోవద్దని తెలిపారు. రాత్రి వేళల్లో చోరీలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. పెట్రోలింగ్‌ను పెంచాలన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టవద్దని చెప్పారు. అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపాలన్నారు. రాత్రి వేళల్లో నిఘా పెంచాలన్నారు. ఠాణాలకు వచ్చే బాధితుల పట్ల పోలీసులు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత ఠాణాలకు బదలాయించారు.



ప్రజావాణిలో బాధితుల సమస్యను వింటున్న ఎస్పీ

మోసం చేశాడని వ్యక్తి హత్య

ఇద్దరు నిందితుల అరెస్టు

చౌడేపల్లె, న్యూస్‌టుడే : వ్యాపారంలో మోసం చేశాడని ఓ వ్యక్తిని మరో వ్యక్తి తన స్నేహితుడితో కలిసి హత్యచేసిన సంఘటన వెలుగు చూసింది. చిత్తూరు జిల్లా పలమనేరు డీఎస్పీ శంకర్ సోమవారం చౌడేపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో విలేకరులకు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాళహస్తి బాబావీధి అయ్యలవాడకు చెందిన పెమ్మసాని వరుణ్ (24), కడపకు చెందిన శ్రావణ్‌కుమార్ అలియాస్ డెల్సన్ (30) కలిసి ఎర్రచందనం అక్రమ వ్యాపారం చేసేవారు. శ్రావణ్‌కుమార్ కొన్నిరోజుల కిందట వరుణ్‌తో సంబంధం లేకుండా సొంతంగా బడా వ్యాపారులతో ఒప్పందం కుదుర్చుకుని నేరుగా వ్యాపారం ప్రారంభించాడు. అంతటితో ఆగక వరుణ్ పేరు చెప్పి ఎర్రచందనం దుంగలను ఎగుమతి చేసేవాడు. దీంతో శ్రావణ్‌కుమార్‌ను అంతమొందించాలని వరుణ్ కడప జిల్లా రైల్వేకోడూరు మండలం అబ్బిరాజువారిపల్లెకు చెందిన తన స్నేహితుడు నాగేశ్వరరాజు (25) అలియాస్ నాగేష్ అలియాస్ నాగూర్‌తో కలసి పథకం పన్నాడు. జూన్ 29న తిరుపతికి విందు భోజనానికి రావాలని శ్రావణ్‌కుమార్‌ను చరవాణి ద్వారా వారు ఆహ్వానించారు. వారి మాటలు నమ్మి అదేరోజు శ్రావణ్‌కుమార్ తిరుపతి చేరుకున్నాడు. ఓ హోటల్‌లో మద్యం తాగి విందు భోజనం చేసిన తర్వాత అదేరోజు రాత్రి ముగ్గురూ కలిసి కారులో బయలుదేరారు. సదుం - కలికిరి మార్గంలోని గుండ్లూరువారిపల్లె మట్టి రోడ్డు వద్ద వారిద్దరూ అతన్ని రాతితో కొట్టి, కారుతో తొక్కించి హత్య చేశారు. శవాన్ని కలికిరి వెళ్లే మార్గంలో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని కూరపర్తివారిపల్లె బస్టాప్ వద్ద చెట్ల చాటున పడేసి వెళ్లిపోయారు. నిందితులను ఆదివారం సాయంత్రం నాగేశ్వరరాజు అత్తగారి ఊరైన సోమల మండలం మేటిమంద క్రాసువద్ద చౌడేపల్లె సీఐ రవీంద్ర, సదుం ఎస్సై నాగరాజు, సిబ్బంది అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

నేడు మాతృభాషా దినోత్సవం

'వాడుక'తోనే... అమ్మభాషకు వేడుక!





ప్రపంచంలో తెలుగుభాషకు ఓ విశిష్టత ఉంది. వేల సంవత్సరాల చరిత్ర మన సొంతం. ప్రాచీనహోదాతో ఎంతో ఘనకీర్తి పొందింది. ఎంత వర్ణించిన తరగదు. అదే మన అమ్మభాష ఔన్నత్యం. అక్షరాల అమరికల్లోని అందం.. పదాల తీరులోని సౌందర్యం.. వాక్యాల వరుసల్లోని అల్లికల అనుబంధం.. తెలుగుకు తేనెల భాషగా కీర్తితెచ్చింది. సంగీతానికి, శ్రావ్యతకు, శిల్పానికి, శైలికి, భాషకు, భావానికి మధ్య వీడదీయలేని అంతర లయ అజంతభాష సొంతం. ఇలాంటి ఇంపైన తెలుగును పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజలు ఆంగ్లం మోజులోపడి ఆదరణ తగ్గించారు. విద్యా బోధనలో.. ప్రభుత్వ పరిపాలనలో వాడుకలో ఉన్నప్పుడే తెలుగుకు వెలుగు. నేడు వాడుకభాష ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి పంతుల జయంతి సందర్భంగా కడపగడపలో అమ్మభాష అమలు తీరుపై ప్రత్యేక కథనం.

అధికారిక వ్యవహారాల్లో తెలుగుకు పెద్దపీట వేయాలి

చదువుల్లో మాతృభాషకు ప్రాధాన్యమివ్వాలి

ప్రతి మదిలో తెలుగు జీవనాడి కావాలి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : జిల్లాలో తెలుగుకు జరగాల్సిన నష్టం జరుగుతూనే ఉంది. పాఠశాల స్థాయి నుంచి పాలనా వ్యవస్థల వరకు తెలుగు వెలుగులు మసకబారుతున్నాయి. గ్రామ సచివాలయం నుంచి జిల్లా పాలనాధికారి కార్యాలయం వరకు అన్ని దశల్లోనూ అమలుపై అంతులేని అలసత్వం కనిపిస్తుంది. ఇది అమ్మ భాష అస్తిత్వానికే తీవ్ర విఘాతం కలుగుతుంది. ఇది తెలిసినా మన పాలకులు చోద్యం చూస్తున్నారు. మాట, రాత, దైనందిన జీవితంలో ప్రతి వ్యక్తీకరణలో అన్య పదాలు అనునిత్యం దూసుకొస్తున్నాయి. ఆంగ్లోదయం వికసిస్తుంది. వాడుకలో విస్తరిస్తుంది. మన యంత్రాంగం కూడా పరభాష వ్యామోహంలో చిక్కుకున్నారు.

ఇలాగైతే మనుగడ కష్టమే.. : జిల్లాలో 790 గ్రామ పంచాయతీలు ఉంటే 4,451 నివాస ప్రాంతాలున్నాయి. కడప నగరపాలిక, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి, రాజంపేట, బద్వేలు, మైదుకూరు, ఎర్రగుంట్ల పురపాలికలు ఉండగా 256 వార్డులు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 7,06,204 కుటుంబాలు ఉండగా 28,82,469 మంది జనాభా ఉన్నారు. పురుషులు 14,51,777, మహిళలు 14,30,692 మంది ఉన్నారు. 45కుపైగా ప్రభుత్వ శాఖల కార్యాలయాలు జిల్లాలో పనిచేస్తున్నాయి. గ్రామ, మండల, ప్రాంతీయ, జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు విభాగాల్లో మాతృభాష అమలు తీరు క్రమేణా తగ్గిపోతూ వస్తోంది. బోధనలో, పాలనలో ఆంగ్లానికే పెద్దపీట వేస్తున్నారు. అయినా పాలకులు పట్టించుకోవడం లేదు. అధికార యంత్రాంగం సైతం అమ్మభాషను అటకెక్కిస్తూ అన్నిచోట్లా ఆంగ్లాన్ని విధిగా వాడేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా కేంద్రం వరకు తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులను అమలు చేయాలనే ఆలోచన లేదు. ప్రాథమిక విద్యను మాతృభాషలో చెప్పాల్సి ఉండగా ప్రైవేటు, కార్పొరేట్ బడులు తెలుగు మాట్లాడితే కఠిన శిక్షలు అమలుచేస్తూ పిల్లల మస్తిష్కాల్లోకి ఆంగ్లాన్ని ఎక్కిస్తున్నారు. భారత రాజ్యాంగం 350-ఎ అధికరణం ప్రకారం అయిదో తరగతి వరకు మాతృభాషలోనే విద్యా బోధన సాగాలని స్పష్టంగా చెబుతున్నా పట్టించుకునే దిక్కులేదు. ఫలితం నేటితరం యువత తెలుగులో రాయలేని.. చదువలేని స్థితికి చేరుకుంటున్నారు.



చిన్నారుల్లో చైతన్యం నింపే ప్రశంసాపత్రాలు

గిడుగు స్ఫూర్తితో పట్టాలి గొడుగు

వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు స్ఫూర్తితో నేటితరం ముందడుగు వేయాలి. ప్రజా పాలనకు అసలు అర్థం ప్రజల భాషలో పరిపాలన జరగడం. ఈ ప్రథమ సూత్రాన్ని పాటించి అధికారిక వ్యవహారాల్లో తెలుగుకు పెద్దపీట వేయాలి. నవీన యుగంలోనూ తెలుగు నేల మీద మాతృభాష వెలుగులీనాలి. రంగం ఏదైనా పాలనలో తెలుగు వెలుగులై పూయాలి. పాటైనా, పద్యం, వచనమైనా మాతృభాష పూలహారం కావాలి. కావ్యం, కథ, నవల, నాటకం, జానపదం, సంకీర్తనం ఏదైనా తెలుగుకు వన్నె తీసుకురావాలి. అ అంటే అధికారిక భాషగా, ఆ అంటే ఆధునిక భాషగా ఎదగాలి. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కార్యాలయాల్లో సూచికల్లోనూ మాతృభాషా కనిపించాలి.





నిదానంగా వెళ్లండి అని రాయడం మరిచారు.. పరభాషకే పెద్దపీట వేశారు.. తెలుగు భాషకు స్థానమేదీ..

పక్కా ప్రణాళికతో కదలాలి



అమ్మ లాలనలో మాధుర్యం, నాన్న పలకరింపులో గాంభీర్యం మన తెలుగు సొంతం. తేనెలొలుకు తేట తెలుగు భాషకు నేటికీ పోటీ లేదు. పాఠశాల విద్యార్థులకు తెలుగుభాష వికాసంపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేలా ప్రశంసాపత్రాలు ప్రదానం చేయాలి. ఒక పూలమాల వేయడంతో మాతృభాషా దినోత్సవం పూర్తి కాదు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో భాషా సంసరక్షణ కోసం జరుగుతున్న ప్రయత్నాలు ఇక్కడ కనిపించవు. మన కంటే కర్ణాటకలో ఎంతో నయం. బెంగాలీ భాష కోసం అక్కడ పెద్దఎత్తున సంస్కరణలు జరుగుతున్నాయి. అందులో కొంత కూడా మన తెలుగు రాష్ట్రాల్లో అమలు కాకపోవడం బాధాకరం. అమ్మభాష మనుగడ కోసం పక్కా ప్రణాళికను రూపొందించి అమలు దిశగా కదలాలి. తెలుగు భాషా అభివృద్ధి మండలి ఏర్పాటుకు కృషి జరగాలి.

- వేంపల్లి గంగాధర్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, కడప

వరద నీటికి దెబ్బతిన్న వంతెన



తొండలదిన్నె వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన వంతెన కింద ఇలా పక్కకు జరిగింది (అప్రోచ్‌మెంటు)



వంతెన ముందు ఇలా రోడ్డు వరద కోతకు గురైన దృశ్యం

తొండలదిన్నె, రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని తొండలదిన్నె గ్రామం నుంచి పంట పొలాలకు వెళ్లే కుందూ వాగుకు గురువారం, శుక్రవారం వచ్చిన వరదనీటికి నూతన వంతెన దెబ్బతింది. నాలుగు నెలల క్రితం నూతన వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. రూ. 49. 50 లక్షలతో ఇక్కడ వంతెన పనులను పూర్తి చేశారు. వంతెన నిర్మించి కొద్దికాలానికే దెబ్బతింది. వంతెన అడుగుభాగాన గోడలు కుంగిపోయాయి. పైకప్పు కూడా పగుళ్లుబారింది. రోడ్డు కూడా వరద నీటికి కొట్టుకుపోయింది. ఫలితంగా నిధులన్నీ నీటిపాలయ్యాయని స్థానికులు తెలిపారు. దీనిపై ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు ఏఈ బాబుల్‌రెడ్డి తెలిపారు.

బుచ్చిరాజుకు జానమద్ది పురస్కారం

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే : అనకాపల్లికి చెందిన శ్రీశారదా గ్రంథాలయ నిర్వాహకులు కోరుకొండ బుచ్చిరాజును 2017వ సంవత్సరానికి డాక్టర్ జానమద్ది సాహితీ పీఠం 6వ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ తెలిపారు. పురస్కార ప్రదానం అక్టోబరు 22న స్థానిక సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో ఉంటుందని పేర్కొన్నారు. పురస్కారం కింద రూ 10 వేల నగదు, జ్ఞాపిక అందిస్తామన్నారు. కార్యక్రమానికి సాహితీ వేత్తలు, గ్రంథాలయ వికాసకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కుందూనదిలో తగ్గిన నీటిమట్టం

టంగుటూరు (రాజుపాళెం) న్యూస్‌టుడే: రాజోలి ఆనకట్ట వద్ద సోమవారం కుందూనదిలో నీటిమట్టం తగ్గిపోయింది. కర్నూలు జిల్లాలో వర్షాలు ఆగిపోవడంతో కుందూనదిలో ప్రవాహం తగ్గింది. ఆదివారం సాయంత్రం 6843 క్యూసెక్కుల ప్రవాహం నమోదైంది. ప్రస్తుతం 3462 క్యూసెక్కుల ప్రవాహం ఉంది.



టంగుటూరు సమీపంలో కుందూనదిలో తగ్గిన నీరు

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలివ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నేతృత్వంలోని మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అర్ధాకలితో ఉండకూడదని కార్మికులు అప్పు చేసి భోజనం వడ్డిస్తున్నారని, ఆరు నెలలుగా వారికి బిల్లులు, గౌరవవేతనం ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం క్షమించరానిదన్నారు. కాంట్రాక్టర్‌ల మొబలైజేషన్‌లో కోట్లాది రూపాయలు ఇచ్చే రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు చాంద్‌బాషా, అధ్యక్ష, కార్యదర్శులు శారదమ్మ, రంగమ్మ, కేసీ బాదుల్లా, సులోచనమ్మ, వెంకటశివారెడ్డి, అబ్దుల్, రమీజా, ఖాజా, రమాదేవి, మేరి, బిబి , జీవయ్య, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

అత్యవసర సేవలకు 108

ఉచిత వైద్య శిబిరం



చెంచువారిపల్లెలో నిర్వహించిన వైద్యశిబిరం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : మండలపరిధిలోని జీవీ పురం గ్రామపంచాయతీ తల్లెవారిపల్లె హరిజనవాడ గ్రామంలో ప్రతి ఇంటి రోగుల ఉన్నారని గ్రామస్థులు వైద్యులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఉచిత శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 40 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశామని వైద్యులు శశిధర్ పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న నీటితొట్టెలో లార్వా అధికంగా ఉందన్నారు. గ్రామంలో అపరిశుభ్రతతో జ్వరాలు వస్తున్నాయన్నారు. విషజ్వరాలు వచ్చిన రోగులు ఉన్నారని, చాలా మందికి రక్తపరీక్షలు చేశామన్నారు. సాధారణ జ్వరం వచ్చి వెళ్లినా ఆసుపత్రిని ఆశ్రయిచి నిర్ధరణ పరీక్షలు, మందులను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సురేంద్రరాజు, రామసుబ్బారెడ్డి, పీహెచ్ఎన్ మెహురూన్‌బీ, ఆరోగ్యపర్యవేక్షకుడు బాలకృష్ణంరాజు, సిబ్బంది కాంతమ్మ, రవి, విజయలక్ష్మి, సర్పంచి లక్షుమ్మ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో పొడదుప్పి మృతి



మృతి చెందిన పొడదుప్పికి పంచనామా చేస్తున్న పశువైద్యాధికారి సుధీప్

వత్తలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: కుక్కల దాడిలో పొడదుప్పి మృతి చెందిన తుమ్మలబైలు డిప్యూటీ రేంజర్ అధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు. అటవీ శాఖ అధికారి అందించిన సమాచారం మేరకు.. పుల్లంపేట మండలం తుమ్మలబైలుకు సమీప గ్రామమైన వత్తలూరు ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలోకి అడవి నుంచి దారి తప్పిన వచ్చిన పొడదుప్పిపై ఊర కుక్కలు దాడి చేసి గాయపరిచాయన్నారు. ఈ విషయాన్ని పాఠశాల విద్యార్థులు అందించిన సమాచారంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందిందని తెలిపారు. పొడదుప్పి మృతదేహానికి పుల్లంపేట పశువైద్యశాలలో పంచనామా చేయించి అటవీ ప్రాంతంలో కాల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రతి పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు

చిట్వేలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని 40 ప్రాథమిక పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం అమలు కోసం గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని ఉత్తర్వులు వచ్చినట్లు మండల విద్యాశాఖాధికారి జయవేలు తెలిపారు. సోమవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ చిట్వేలిలోని ఏఎస్ ఏజెన్సీ అధికారులతో ఈ విషయమై చర్చించినట్లు చెప్పారు. వెంటనే 7 పాఠశాలలకు మంజూరు చేయనున్నట్లు వారు తెలిపారన్నారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ)
బెండకాయలు	40
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	40
బంగాళదుంప	30
కాకర	50
టమోటాలు	40
పచ్చిమిరప	60
క్యాలీఫ్లవర్	40
అల్లం	80
చిక్కుడు	70
క్యారెట్	60
ఎర్రగడ్డలు	40
క్యాబేజీ	30
మునక్కాయలు	50
బీన్స్	80
దొండ	40
ముల్లంగి	40

మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	160
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : ఆనందోబ్రహ్మ **శ్రీ కృష్ణా :** అర్జున్ రెడ్డి, **లవ :** నేనేరాజు నేనే మంత్రి, **సిద్ధేశ్వర :**జయ జానకీ నాయకా. **ఎస్ఆర్ :** వివేకం

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : సెప్టంబరు 9న నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా మూడో అదనపు న్యాయమూర్తి సత్యవాణి సూచించారు. స్థానిక న్యాయస్థానం ఆవరణలో సోమవారం జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఫైజున్నీసాతో కలసి పోలీసు అధికారులు, న్యాయవాదులతో ఆమె సమావేశమయ్యారు.

చినుకు పడితే ఛిద్రమే

- వర్షాలకు అస్తవ్యస్తంగా పల్లెలు
- పారిశుద్ధ్యలోపంతో ఆందోళనలో ప్రజలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : గత వారం రోజులుగా కురిసిన వర్షాల ప్రభావంతో గ్రామాల్లోని వీధులు బురదమయమవుతున్నాయి. గ్రామాల్లో ప్రజల పరిస్థితి దారుణంగా మారుతోంది. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు శివారుల్లోని ప్రజల పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతోంది. పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతుండటంతో ప్రజలను అంటువ్యాధుల భయం వెంటాడుతోంది. వర్షాల నేపథ్యంలో అధికారుల చర్యలు మాత్రం నామమాత్రంగా మారుతున్నాయి.

◆ వర్షాలతో రైల్వేకోడూరు నియోజకవర్గంతో పాటు పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు మండలాలల్లోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు దిగువ ప్రాంతాలకు చేరుతుండటంతో వీధులు బురదమయంగా మారుతున్నాయి. వైకోట, హరిజవాడ, చిన్నఓరంపాడు త్యాగరాజు కాలనీ, సీవో కమ్మపల్లె, హరిజనవాడ, శివశంకరాపురం, బోటుమీదపల్లె, పుల్లంపేటలో కుమారునిపల్లె, జీనకీపురం ఇలా చాలా ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చర్యలు చేపట్టాల్సిన అధికారులు మాత్రం విపత్తు ముంచెత్తే వరకు కదిలేలా లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ వీధుల పరిస్థితి: ఓబులవారిపల్లె మండలంలో బి. కమ్మపల్లె గ్రామంలో ప్రతి వీధి బురదమయంగా మారింది. శివశంకరాపురంలో ప్రధాన వీధి ఇలా ప్రతి గ్రామంలో



ముక్కావారిపల్లె హరిజనవాడలో పాడైన రోడ్డు



చిన్నఓరంపాడు ఎగువపల్లెకు ఛిద్రమైన వీధి

అడుగు బయట పెట్టాలంటేనే భయంగా ఉంది. వర్షాలు వచ్చిన క్రమంలో మరింతగా వీధులు దెబ్బతిన్నాయి. కాలువలు లేక ఇళ్లలోకి, మురుగునీరు నేరుగా రోడ్డు మీదకు పొంగుతోంది. లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లలో వర్షపు నీరు నిలుస్తోంది.

అధ్వానంగా కాలనీలు: ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు కాలనీల్లో వర్షపునీరు స్తంభించి పోయింది. రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది. కాకర్లవారిపల్లె హరిజనవాడ, చిన్నఓరంపాడు అరుంధతివాడ, తదితర ప్రాంతాలలో ఉన్న కాలనీలో వీధులు పూర్తిగా ఛిద్రమయ్యాయి. ఈ ప్రాంతాల పరిస్థితి అధ్వానంగా మారుతోంది.

రహ'దారు'ణం..: కడప జిల్లా ప్రధాన రహదారి ఇటీవల వర్షాలకు చాలా చోట్ల దెబ్బతింది. హైదరాబాద్ నుంచి చెన్నైకు వెళ్లే ప్రధాన రోడ్డు ఎంత బాగా ఉండాలి. అలాంటి ప్రధాన రోడ్డు ఎక్కువ చోట్ల పాడై మరమ్మతులకు గురైంది. రాజంపేట అన్నమయ్య కళాశాల వద్ద రోడ్డు పూర్తిగా పాడైపోయింది. ఆ తరువాత వచ్చే పుల్లంపేట మండలంలోనూ చాలా రోడ్లు పాడయ్యాయి. రెడ్డిపల్లె, అనంతంపల్లె వద్ద ప్రధాన రోడ్డు పూర్తిగా పాడైంది. నడిరోడ్డుపై నీళ్లు కుంటలా నిలిచి ఉన్నాయి. దీంతో వాహనదారులు కూడా రోడ్డుపై ప్రయాణించించాలంటే ఆందోళన చెందుతున్నారు. రోడ్డుపై నీళ్లు ఉండడంతో ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ రోడ్డు ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ఆర్ అండ్‌బీ అధికారులు ప్రధాన రోడ్డును పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.



పుల్లంపేట మండలం అనంతంపల్లె వద్ద వర్షానికి పాడైన ప్రధాన రోడ్డు



రెడ్డిపల్లె పెట్రోల్ బంక్ ఎదుట ప్రధాన రోడ్డుపై ఏర్పడిన నీటి కుంట

సమస్యను పరిష్కరిస్తాం

వర్షాలకు పాడైన రోడ్లను అర్‌అండ్‌బీ అధికారులు పరిశీలించి అంచనాలు వేశారు. రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఉన్నత అధికారులకు నివేదిక పంపారు. ఈ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తాం. మురుగు గుంతలతో ప్రజలకు రోగాలు రాకుండా బ్లీచింగ్ పొడి, రసాయన పదార్థాలతో పిచికారి చేయిస్తాం.

-జి.వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో, ఓబులవారిపల్లె

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో పాడైన లగేజ్ ఆటో

పుల్లంపేట, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ చెన్నకేశవ తెలిపారు. ఆయన వివరాల మేరకు సోమవారం అర్ధరాత్రి సమయంలో పాతరాయచోటికి చెందిన రవీంద్ర, సతీష్ లగేజి టాటా ఏసీ వాహనంలో లోడు తీసుకొని రైల్వేకోడూరు శెట్టిగుంటకు బయలుదేరారు. అక్కడ లోడు ఖాళీచేసి తిరుగు ప్రయాణంలో పుల్లంపేట మండలం హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో ఇద్దరూ వాహనంలో ఇరుక్కుపోయారు. స్థానికుల సహకారంతో వారిని వాహనం నుంచి బయటికి తీసి 108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించి కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఆయన వివరించారు.



తీవ్రంగా గాయపడిన డ్రైవర్ సతీష్

సందడే..సందడి / క్రీడా పోటీల్లో విద్యార్థుల సత్తా



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు



కబడ్డీ ఆడుతున్న బాలికలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు క్రీడలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించామని ప్రధానోపాధ్యాయులు అబ్బిగారి వేణుగోపాల్‌స్వామి పేర్కొన్నారు. పాఠశాలలోల వాలీబాల్, కబడ్డీ, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించిన విద్యార్థులకు క్రీడలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పోటీలతో విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని, పోటీ తత్వం అలవడుతుందన్నారు. మానసిక ఉల్లాసానికి దారి తీస్తుందని, ఆటలు ఆడిన వారే కాదు..క్రీడలు చూసిన వారు ఆస్వాదిస్తుంటారన్నారు. దీంతో తోటి ఉపాధ్యాయులు చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానం చేయడంతో విజేతలకు ఇదో మధుర జ్ఞాపకంగా నిలుస్తుందన్నారు. జీవితంలో ఎంత ఉన్నత శిఖరాలకు చేరినా ఇలాంటి తీపి జ్ఞాపకాలు మరవలేనవిగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు దేవదానం, రామలింగరాజు, సుధాకర్, కృష్ణ, రాజానాయక్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ అందరి బాధ్యత

వత్తలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌ను పాటించడం మనందరి బాధ్యతగా భావించాలని వత్తలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంచలయ్య పేర్కొన్నారు. సోమవారం ఉదయం పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించి ఎత్తుపల్లాలను చదును చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రతగా ఉన్నపుడే ఆరోగ్యంగా జీవించగల్గుతామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రైల్వేకోడూరు



నంద్యాలలో తెదేపా విజయానందంతో లడ్డూలు పంచుతున్న కార్యకర్తలు





విజయసంకేతాన్ని చూపుతూ ... ఎంపీపీకి మిఠాయిలు తినిపిస్తున్న తెదేపా నాయకులు

చంద్రబాబుతోనే స్వేచ్ఛా పరిపాలన

పెనగలూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా తిరగాలన్నా, పనులు చేసుకోవాలన్నా, జీవించాలన్నా ఒక్క చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తెదేపాతోనే సాధ్యమని మండల తెదేపా బాధ్యుడు కొత్త బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి తిరుగులేని మెజార్టీతో గెలుపు పొందడంతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. నంద్యాలలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కడుతున్నారని చెప్పారు. ప్రతిపక్షాల కుట్రలకు నంద్యాల ప్రజలు తగిన సమాధానం చెప్పారన్నారు. నేడు జరిగే పరిపాలనలో ప్రజలు స్వేచ్ఛగా పనులు చేసుకుంటున్నారని తెలిపారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు పెరుగు కృష్ణమనాయుడు, ఎంపీపీ ఇర్షాద్ బేగం, నాగినేని మురళీ కృష్ణమనాయుడు, పెద్ద కృష్ణయ్య, హబీబ్, కోఆప్షన్ సభ్యుడు షామీర్ బాషా పాల్గొన్నారు.

పుల్లంపేట: నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన పుల్లంపేట తెదేపా కార్యాలయంలో విజయోత్సాహాలను నిర్వహించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెదేపా అభ్యర్థి గెలిచినట్లు సమాచారం అందుతున్న తెదేపా నాయకులు బాణసంచా పేల్చారు. ఉత్సాహంతో విజయసంకేతాలను చూపించి ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలను తినిపించుకుని విజయానందాన్ని పొందారు. కార్యాలయాల్లో సిబ్బందికి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరమణనాయుడు మాట్లాడుతూ ప్రజా తీర్పు ప్రభుత్వం వైపే ఉందనటానికి నంద్యాల విజయమే నిదర్శనమన్నారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు హుస్సేన్‌బాషా, మండల తెలుగుయువత అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, సర్పంచులు సుబ్బరాయుడు, సుబ్బరాయుడునాయుడు, తెదేపా నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్, శివయ్య, రామక్రిష్ణయ్య, వెంకటసుబ్బయ్య, నారాయణనాయుడు పాల్గొన్నారు.

చిట్వేలి: ప్రజాస్వామ్యంలో ప్రజలకోసం పాటుపడి, వారి అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే వారికే ప్రజలు పట్టం కడతారని అందుకు నిదర్శనమే నంద్యాలలో తెదేపా విజయమని చిట్వేలి మండల తెదేపా అధ్యక్షుడు కస్తూరి కోటేశ్వర చౌదరి పేర్కొన్నారు. సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఉదయం నుంచి కార్యకర్తలతో కలసి ఎన్నికల ఫలితాలను విశ్లేషించారు. పార్టీ విజయఢంకా మోగించిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథాన పయనింపచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదే ఈ విజయమన్నారు. 2019లో సాధారణ ఎన్నికలకు ఇది ప్రతి రూపమని, అప్పుడు కూడా ఫలితాలు ఇలాగే వస్తాయని మాజీ మండలాధ్యక్షుడు గుండయ్యానాయుడు పేర్కొన్నారు. తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

బడిలోకి బడిబయట విద్యార్థి


టి.కమ్మపల్లె(పుల్లంపేట): బడిమానివేసి బయట తిరుగుతున్న విద్యార్థి రామ్‌చరణ్‌ని సీఆర్పీ సహకారంతో తిరిగి బడిలో చేర్పించినట్లు టి.కమ్మపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని క్రిష్ణంపల్లె ఎస్సీకాలనీ చెందిన రామ్‌చరణ్ గత నెల రోజులుగా బడిమాని బయట తిరుగుతున్న గ్రామస్థులు అందించారు. ఈ సమాచారం అందుకున్న సీఆర్పీ గ్రామస్థుల సహకారంతో తిరిగి పాఠశాలలో చేర్పించారు. గతంలో వత్తలూరు ఉన్నత పాఠశాలలో చదివేవాడని, ప్రస్తుతం టి.కమ్మపల్లె ఉన్నత పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు.



విద్యార్థి రామ్‌చరణ్‌తో ప్రధానోపాధ్యాయుడు

మాజీ సర్పంచి మృతికి సంతాపం

పీవీజీపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: ప్రజాక్షేమమే ఊపిరిగా సేవాభావం కలిగిన గొప్ప వ్యక్తిని కోల్పోయామని రైల్వేకోడూరు మార్కెట్ యార్డు అధ్యక్షుడు రామచంద్రనాయుడు పేర్కొన్నారు. సోమవారం పీవీజీపల్లె మాజీ సర్పంచి పోలూరి నారయ్యానాయుడు(82) అనారోగ్యంతో మృతి చెందాడని మాజీ తెదేపా అధ్యక్షుడు క్రిష్ణమనాయుడు పేర్కొన్నారు. ప్రముఖ తెదేపా నాయకులు ఆయన మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



నారయ్యానాయుడు (పాతచిత్రం)

భక్తిశ్రద్ధలతో పార్వతీ తనయుడికి పూజలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆయా గ్రామాల్లో ప్రజలు పార్వతీ సుతునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన పుల్లంపేట శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన లంభోధరుని వద్ద ఐదు వందల మందికి అన్నదానం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎం.కమ్మపల్లె, అనంతంపల్లె, జానకీపురం, వత్తలూరు తదితర గ్రామాల్లో గణనాథులను నిమజ్జనానికి తరలించారు. వత్తలూరు దిగువవీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని గణేష్ లడ్డును పగడాల చంగల్‌రాయుడు రూ. 41,500 వేలంలో పాడి దక్కించుకున్నారు. యువకులు సుధీర్, సుబ్రమణ్యం, నాగరాజు, సాంబశివ, భవానీశంకర్ పాల్గొన్నారు.

సిద్దవరం(పెనగలూరు: మండల పరిధిలో వినాయక చవితి నిమజ్జన వేడుకలు గ్రామాలలో ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం సిద్దవరం, పి.కొత్తపల్లి గ్రామాలలో వినాయక విగ్రహాలను గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగింపు చేశారు. సిద్దవరంలో ఎడ్ల బండి లాగుడు పోటీలు నిర్వహించి పలువురికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. గ్రామ పురవీధులలో వినాయకునికి పెద్దఎత్తున మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పి.కొత్తపల్లిలోని వినాయకుని లడ్డు ప్రసాదాన్ని రూ. 31 వేలకు గోపవరం నాగేంద్ర దక్కించుకున్నారు. పోటా పోటీలో దేవుడు ప్రసాదాన్ని దక్కించుకుని లాంఛనాలతో ఇంటికి తీసుకువెళ్లి ప్రజలకు పంచి పెట్టారు. యువకులు రంగులు పూసుకుంటూ, రంగు నీళ్లు చల్లుకుంటూ ఉత్సాహంగా నిర్వహించారు. ఎన్‌ఆర్‌పురం గుంజనేరు వద్ద నిమజ్జనాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసుల జాగ్రత్తలు తీసుకున్నారు.




లడ్డు ప్రసాదం దక్కించుకున్న నాగేంద్ర



పుల్లంపేట శివాలయం వీధిలో..







వత్తలూరు దిగువ వీధిలో వినాయకుడు...ఎం.కమ్మపల్లెలో ఊరేగుతున్న లంబోధరుడు... ఊరేగింపులో సిద్దవరం యువకులు

పల్లెనిద్రను విజయవంతం చేయాలి

అధికారులకు ఎంపీడీవో సూచన




మండల స్థాయి అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

పుల్లంపేట,న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సహకరించాలని ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలోనే పల్లెనిద్రలో పాల్గొనాలన్నారు. ఎంచుకున్న గ్రామానికి సాయంత్రం ఐదు గంటలకే చేరుకోవాలన్నారు. గ్రామస్థులతో సమావేశమై సమస్యలను సేకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు గౌరీశంకరరావు, ఈవోపీఆర్డీ నాగార్జునరావు, పశువైద్యాధికారులు దివ్య, సుధీప్, సీహెచ్‌వో కృష్ణమోహన్, ఏఈలు ప్రతాప్‌రావు, పద్మనాభయ్య, చంద్రశేఖర్, ఏపీవో చంద్రకళ, ఏవో చైతన్య, ఏపీఎం వెంకటరమణ, ఈసీ నరసింహులు, ఆదర్శపాఠశాల ఇన్‌ఛార్జి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రసాభాసగా మండల సమావేశం

రైల్వేకోడూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రజాసమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. పట్టణంలోని మండల కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అనసూయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశం రసాభాసగా జరిగింది. కోడూరు-2 ఎంపీటీసీ శివయ్య మాట్లాడుతూ ప్రస్తుతం 22 విద్యుత్తు స్తంభాలు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ప్రశ్నించారు. వీపీఆర్ కండ్రిగ సర్పంచి పెంచలయ్య మాట్లాడుతూ 100 మరుగుదొడ్లకు ఇప్పటివరకు బిల్లులు రాక గ్రామాలలో ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నామని నిలదీశారు. చియ్యావరం ఎంపీటీసీ రవి మాట్లాడుతూ తమకు నిధులు, జీతాలు రావడంలేదన్నారు. ఇందుకు స్పందించి ఎంపీడీవో సంజీవరావు మాట్లాడుతూ జీతాలు రాకుంటే డిప్యూటీ సీఈవోకు నివేదికలు పంపుతామన్నారు. సమస్యలు పరిష్కరించడంలేదని సభ్యులు నిలదీయడంతో సమావేశంలో గందరగోళం నెలకొంది. కార్యక్రమంలో జడ్పీటీసీ రాజేశ్వరి, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, సర్పంచులు దివిటి రామ్మోహన్, శివయ్య, శ్రీధర్, పెంచలయ్య, ఎంపీటీసీలు సుధాకర్‌రాజు, రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో సంజీవరావు

సెప్టెంబరు 9న జాతీయ లోక్‌అదాలత్

◆ 20 మంది జడ్జిల ఆధ్వర్యం.. 2 వేల కేసుల పరిష్కారం లక్ష్యం
◆ మైదుకూరు బాలికల ఉన్నత పాఠశాల నిర్వాహకులకు నోటీసులు జారీ
◆ మాజీ శాసనసభ్యునికి కూడా నోటీసులు
◆ విలేకర్ల సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 9న జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలోని తన ఛాంబర్‌లో సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జడ్జీ మాట్లాడారు. 9న నిర్వహించే లోక్ అదాలత్‌లో 20 మంది జడ్జీలు కేసులను పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 27 వరకు 26,084 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కనీసం రెండువేల కేసులను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. లోక్‌అదాలత్ గురించి మంగళవారం హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. లోక్‌అదాలత్‌ను కక్షిదారులు ఉపయోగించుకోవాలన్నారు. చెక్కు కేసులు, డబ్బులు, ఆస్తి వివాదాలు, భార్యాభర్తల కేసులు, ఆబ్కారీ, అటవీ, బ్యాంకు, టెలిఫోన్, తదితర కేసులను పరిష్కరిస్తామని చెప్పారు. రెండు నెలల కిందట జరిగిన లోక్ అదాలత్‌లో 1724 కేసులను పరిష్కరించి రాష్ట్రంలోనే ఆరో స్థానంలో నిలిచామన్నారు. ఈసారి మొదటి స్థానం కోసం కృషి చేయాలని కోరారు.

ఉన్నత పాఠశాల నిర్వాహకులు నోటీసులు : మైదుకూరులోని జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో సుమారు 500 మంది మహిళా విద్యార్థులు చదువుతున్నారు. వారికి సరైన మలమూత్ర విసర్జన శాలలు లేవు. వాటిని సరిగా శుభ్రం చేయడం లేదు. దీని వలన ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నో సమస్యలు పరిష్కరిస్తున్న మీరు తమ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు ఉత్తరం రాశారని జడ్జి శ్రీనివాస్ చెప్పారు. పిల్లల ఉత్తరం ఆధారంగా ఆ పాఠశాల నిర్వహకులు నోటీసులు జారీ చేశామన్నారు.

మాజీ శాసనసభ్యునికి నోటీసులు : జిల్లాలోని ఓ మాజీ శాసనసభ్యునికి నోటీసులు జారీ చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ చెప్పారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ వారిపై అనవసరంగా పోలీసులకు చెప్పి తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని ప్రజలు ఉత్తరం రాశారని చెప్పారు. ఈ ఉత్తరం ఆధారంగా మాజీ శాసనసభ్యునికి నోటీసులు జారీ చేశామని జడ్జి తెలిపారు.

● ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్న శాశ్వత లోక్ ఆదాలత్, జిల్లా న్యాయసేవా అధికార సంస్థకు ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. దినపత్రికల్లో వచ్చిన చాలా కథనాలపై సుమోటో ద్వారా కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తు శ్రీనివాసమూర్తి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ విష్ణుప్రసాద్‌రెడ్డి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి యుయు.ప్రసాద్‌తో పాటు పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

పాత్రికేయులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

◆ దాడులు చేస్తే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి
◆ చెన్నూరు సంఘటనపై ఎస్‌ఐ మీద చర్యలు తీసుకోవాలి
◆ జిల్లా అధికారులకు వినతిపత్రం ఇచ్చిన పాత్రికేయులు



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన పాత్రికేయ సంఘాల నాయకులు



జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

కడప సంక్షేమం, న్యూస్‌టుడే : పాత్రికేయులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీయూడబ్ల్యుజే) ఆధ్వర్యంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పాత్రికేయులు, కెమెరామెన్లు జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడకు వారి కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. ఏపీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి జిల్లాలో పాత్రికేయుల మీద వివిధ రూపాల్లో వేధింపులు కొనసాగుతున్నాయని అధికారుల దృష్టికి తెచ్చారు. చెన్నూరులో అశ్లీల నృత్యాలను చిత్రీకరించారనే అపోహతో విలేకర్లపై దాడి చేయడం తగదన్నారు. విలేకరుల నివాస గృహాల మీదకు వెళ్లి దాడులు చేసి తీవ్రంగా గాయపరచటం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దాడుల వెనుక స్థానిక ఎస్‌ఐ సహకారం ఉందని చెప్పారు. విలేకరుల మీద దాడులు చేయాలని తదనంతర పరిణామాలను తాను చూసుకుంటానని ఎస్‌ఐ అల్లరిమూకలకు హామీ ఇవ్వటం వల్లే వారు నిర్భయంగా పాత్రికేయుల మీద దాడులు చేశారన్నారు. దాడులకు పాల్పడిన వారిలో కొందరిని మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని మిగిలిన వారిని కూడా అరెస్టు చేయాలని కోరారు. దాడులకు కారణమైన ఎస్‌ఐని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ , ఎస్పీలకు వినతిపత్రాలు ఇచ్చారు. ఇలాంటి సంఘటనలను సహించబోమని జిల్లా కలెక్టర్ విలేకరులకు స్పష్టం చేశారు. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దాడులు చేసిన వారిమీద కేసులు నమోదు చేశామని ఎస్పీ బాబూజీ తెలిపారు. దాడులకు ఎస్‌ఐ కారణమని పాత్రికేయులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

పాత్రికేయుల ర్యాలీ.. ధర్నా

విలేకరులపై జరిగిన దాడులకు నిరసనగా ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో నగరంలోని పాత్రికేయులు కోటిరెడ్డి కూడలి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం జిల్లా పోలీసు కార్యాలయాలనికి తరలివెళ్లి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాడుల నియంత్రణ కమిటీ సమావేశాలు ఇకపై ప్రతి మూడు నెలలకోసారి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ మేరకు అధికారులు హామీ ఇచ్చారు.

దాడులు అమానుషం

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.రాజారెడ్డి యాదవ్ దాడులను ఒక ప్రకటనలో ఖండించారు. చెన్నూరులో విలేకరు ఇళ్లపైపడి దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. దాడుల నియంత్రణా కమిటీని పునర్వ్యవస్థీకరించాలని కోరారు.

యోవేవి సీడీసీ డీన్‌గా షావలీఖాన్



సీడీసీ డీన్‌గా ఉత్తర్వును అందుకుంటున్న ఆచార్య షావలీఖాన్

యోవేవి (కడప), న్యూస్‌టుడే : యోగి వేమన విశ్వవిద్యాలయం కళాశాల అభివృద్ధి మండలి డీన్‌గా ఆచార్య షావలీఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు యోవేవి కులసచివులు ఆచార్య కె.చంద్రయ్య సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. కార్యక్రమంలో కులసచివులు మాట్లాడుతూ.. షావలీఖాన్ మంచి అనుభవజ్ఞుడు, అఫిలియేషన్ ప్రకియను పారదర్శకంగా నిర్వహిస్తారని తెలిపారు. యోవేవిలో వృక్షశాస్త్ర విభాగంలో ఆచార్యునిగా పనిచేస్తున్న షావలీఖాన్‌కు 27 సంవత్సరాల సుదీర్ఘ బోధనా, పరిశోధన, పరిపాలనా అనుభవముంది. భారతదేశంలో ప్రఖ్యాత గాంచిన సంస్థలైన ఢిల్లీలోని టాటా ఎనర్జీ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, మణిపూర్‌లోని ఇండియన్ బయోడైవర్శిటీ, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ డివిజన్‌లో ఆయన పరిశోధకునిగా, శాస్త్రవేత్తగా పనిచేశారు. అంతర్జాతీయ సంస్థలైన లక్సన్‌బర్గ్‌లోని ఈవ-బయోఫార్, జపాన్‌లోని చీబా విశ్వవిద్యాలయం, తైవాన్‌లోని అకడమియా సినికోలోని వృక్షశాస్త్ర విభాగాల్లో ఆయన సీనియర్ పరిశోధకునిగా, రేసెర్చి ఫెల్లోగా, పోస్ట్-డాక్టోరల్ ఫెల్లోగా పనిచేశారు. ఇటలీలోని సెన్‌ఫెమ్‌జో వ్యవసాయ విభాగంలో విజిటింగ్ ఫ్యాకల్టీగా పనిచేసిన విశేష అనుభవం షావలీఖాన్‌కు ఉందన్నారు. ఆచార్య షావలీఖాన్ మాట్లాడుతూ.. తన సామర్థ్యం పట్ల నమ్మకంతో కళాశాల అభివృద్ధి మండలి డీన్‌గా నియమించినందుకు కులసచివులు ఆచార్య కె.చంద్రయ్యకు, ఉపకులపతి ఆచార్య ఎ.రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ట్రిపుల్ ఐటీల్లో మిగులు సీట్లకు ప్రవేశాలు

వేంపల్లె, న్యూస్‌టుడే : ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలలో ఉన్న 71 మిగులు సీట్లకు మంగళవారం ప్రవేశాలు కల్పించనున్నారు. ఇక్కడి ట్రిపుల్ ఐటీ అతిథి గృహంలో ప్రవేశాల నిర్వహణకు ఏర్పాట్లుచేశారు. సూపర్ న్యూమరరీ కింద రెండు ట్రిపుల్ ఐటీలకు 328 సీట్లు కేటాయించారు. వీటిలో 257 సీట్లకు ఈనెల 23న ప్రవేశాలు కల్పించారు. మిగిలిన 71 సీట్లకు ఆయా మండలాల్లో పదో తరగతిలో టాపర్స్‌గా నిలిచిన వారిని ఎంపిక చేసి వారికి ప్రవేశాలు ఇస్తున్నామని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్లు భగవన్నారాయణ, వెంకట బసవరావులు తెలిపారు.

పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలు

కడప వైద్యం న్యూస్‌టుడే : ఇంటర్‌మీడియట్ ఉత్తీర్ణులైన యువతీ యువకలకు జిల్లాలోని ప్రైవేటు పారామెడికల్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పారామెడికల్ కోర్సుల్లో చేరదలచిన వారు సెప్టెంబరు 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఎపీపీఎంబీ.ఒఆర్‌జి.ఇన్ అనే వెబ్‌సైటు ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తులు పంపవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఈ వెబ్‌సైటుతో బాటూ డీఎంఇ.ఎపి.ఎన్‌ఐసి.ఇన్ అనే వెబ్‌సైటును పరిశీలించాలని సూచించారు.

చెల్లని పత్రం

(మొదటి పేజీ తరువాయి) కల్పించినట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించినట్లు పాసుపుస్తకాన్ని రైతులు పొందుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో రూ.25లకే అందుతున్న ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకాన్ని బ్యాంకులు తిరస్కరిస్తుండటంపై రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు. రైతులు వారి సర్వే సంఖ్య సరిచూసుకునేందుకు మాత్రమే ఇవి పనికొస్తున్నాయి.

ఇదీ చరిత్ర

పూర్వం పట్టాదారు పుస్తకాలు పెద్ద కాగితాల్లో 10-1 అడంగల్ ఉండేవి. వీటిని కరణాల వద్ద రైతులు తీసుకుని బ్యాంకులకు సమర్పించి రైతులు రుణాలు పొందేవారు. ఆపై 1994లో వీఆర్వో, తహసీల్దారు, ఆర్డీవో సంతకాలతో కూడిన టైటిల్‌డీడ్, పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. వీటికి నకిలీలు పుట్టుకొచ్చాయి. వీటితో నకిలీ రుణాలు పొందారు. ఈ అక్రమాలను అరికట్టటానికి పట్టాదారు పాసుపుస్తకాలకు స్టిక్కరింగుతో సంఖ్య ఇచ్చారు. ఇవి ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి పట్టాదారు పాసు పుస్తకాలకు అంటించారు. వీటితోనూ నకిలీ పట్టాదారు పుస్తకాలకు అడ్డుకట్టపడలేదు. ఈ నేపథ్యంలో ఈ-పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం 2014లో ప్రవేశపెట్టింది. దీంతో మీసేవల ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఈ పట్టాదారు పాసుపుస్తకాలు ఇంటికే వస్తున్నాయి. జిల్లాలో



ఎలక్ట్రానిక్ పట్టాదారు పత్రం

ఇప్పటి వరకు ఈ పట్టాదారు పాసు పుస్తకాలకు 1,07,078 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 74,537 మంది రైతులు ఈ పట్టాదారు పాసు పుస్తకాలు పొందగలిగారు. ఈ పట్టాదారు పుస్తకాలు, మీసేవల 1బీ, అడంగలు ద్వారా నకిలీ పట్టాదారు పాసుపుస్తకాల కథ కంచికి చేరినట్లే. రెవెన్యూ పరిధిలోని ఖాతా సంఖ్య, రైతుల వివరాలు అంతర్జాలంలో బ్యాంకులకు అందుబాటులో ఇవ్వడంతో రైతుల నకిలీ పాసు పుస్తకాలకు పూర్తిగా అడ్డుకట్ట పడినట్లే. ఈ-పట్టాదారు పాసుపుస్తకాల వ్యవస్థను పూర్తిగా తొలగించే



బీమఠం మండలం మల్లేపల్లె మీసేవలో ఎలక్ట్రానిక్ పట్టాదారు పత్రాన్ని అందుకుంటున్న రైతు

ప్రయత్నంగా ప్రభుత్వం ఈనెల 5న ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకం విధానాన్ని మీసేవల ద్వారా రైతుల చెంతకు చేర్చుతోంది.

బ్యాంకుల తిరస్కరణ

నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకం రూ.25లకే రైతులకు మీసేవల కేంద్రాల్లో లభ్యమవుతున్నాయి. ఈ పత్రాలను బ్యాంకులు పరిగణలోకి తీసుకోవటంలేదు. దీంతో సమస్య తలెత్తింది. ఈ-పట్టాదారు పాసు పుస్తకాలే కావాలని కుండబద్ధలు కొడుతున్నారు. దీంతో రైతులు ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకాలపై ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో ఇప్పటి వరకు 456 మంది రైతులు మాత్రమే ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకాలను మీసేవల్లో పొందగలిగారు.

ఆదేశాలు లేవు

రుణాలకు ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకాలను పరిగణలోకి తీసుకోవచ్చని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు లేవు. ఆ విధంగా ఉన్నతాధికారులు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తే అనుమతిస్తాం. ఇప్పటి వరకు ఈ పట్టాదారు పాసుపుస్తకాలు తప్పనిసరి.

- కృష్ణప్రసాదు, ఏపీజీబీ మేనేజరు, అట్లూరు.

క్రమంగా వాడుకలోకి వస్తాయి



నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకం క్రమంగా వాడుకలోకి వస్తుంది. బ్యాంకులు కూడా అనుమతిస్తాయి. రెవెన్యూ భూముల సమాచారం అంతర్జాలంలో బ్యాంకులకు అందుబాటులో ఉంది. ఇందులో నకిలీకు తావు లేదు. ఈ పత్రాలు బ్యాంకులు అనుమతి అంశాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళతాం. ఆపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

- వీరబ్రహ్మం, ఆర్డీవో రాజంపేట

శంకరాపురంలో చోరీ

రూ.1.64 లక్షలు విలువ చేసే బంగారం, వెండి అపహరణ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప చిన్నచౌకు ఠాణా పరిధిలోని ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ చోరీలో రూ.1.64 లక్షలు విలువ చేసే బంగారు, వెండి సామాగ్రిని దొంగలు దొంగలించారు. పోలీసులు వివరాల మేరకు. . కడప శంకరాపురంలోని భారతిబార్ వీధికి చెందిన శ్రీదేవి ఇంటికి తాళం వేసి పనిపై ఈనెల 25వ తేదీ ఊరికి వెళ్లారు. సోమవారం తిరిగి ఇంటికి రాగా అప్పటికే ఇంటికున్న తాళాలను దొంగలు పగులకొట్టారు. బీరువాను పగులగొట్టి అందులో ఉన్న 65 గ్రాముల బంగారు నగలు, 40 గ్రాముల వెండి నగలు దొంగలించారు. వీటి విలువ రూ.1.64 లక్షలు ఉంటుంది. బాధితురాలిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు ఉద్ధృతం

విజయవాడ, న్యూస్‌టుడే : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం.. సెప్టెంబరు 17లోగా ముఖ్యమంత్రి స్పందించని పక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని అగ్రి గోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీల ఆశచూపి ప్రజల నుంచి రూ.వేల కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేశారని, బినామీ సంస్థలు సృష్టించి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. ఈ కుంభకోణంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులున్నారని ఆరోపించారు. సంస్థల వ్యవస్థాపకుల్లో కీలక వ్యక్తిని ఇప్పటికి అరెస్టు చేయకపోవడం ప్రభుత్వం వైఫల్యమేనన్నారు. సంస్థకు చెందిన సుమారు రూ.700 కోట్ల చెక్కులు బౌన్స్ అయినా చర్యలు లేవన్నారు. అగ్రిగోల్డ్ బోర్డు తిప్పేయడంతో ఇప్పటివరకు 145 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనల ఫలితంగా న్యాయం చేస్తామని ఈ ఏడాది మార్చిలో జరిగిన శాసనసభ సమావేశాల్లో అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా ఇప్పటికీ న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. సెప్టెంబరు 17వ తేదీ యాత్ర ముగింపు సందర్భంగా అనంతపురంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటిలోగా ప్రభుత్వం స్పందించకపోతే బాధితులతో జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

వేట సమాప్తం.. వేటు సశేషం!

(మొదటి పేజీ తరువాయి) గుండెల్లో రైళ్లు పరుగెత్తించాయి. నెలల తరబడి అక్రమాలకు ఆజ్యం పోసిన ఆ కొందరు అధికారులు.. వారికి వత్తాసు పలికిన కొందరు పైరవీకారులు ఆ కథనాలతో బెంబేలెత్తిపోయారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం.. సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్పందించి ఆరా తీయడంతో జిల్లా ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించడం తెలిసిందే. జిల్లా సంయుక్త కలెక్టర్-2 శివారెడ్డి నేతృత్వంలోని బృందం నెల రోజులుగా విచారణ చేస్తోంది. జమ్మలమడుగు డివిజన్ పరిధిలో కొన్ని కీలక రికార్డులను సీజ్ చేసి తనిఖీ చేయడం నుంచి నిర్వాసిత గ్రామాల్లో పరిహారం పంపిణీలో పరిస్థితి వరకు ప్రతి అంశాన్నీ క్షుణ్నంగా అధ్యయనం చేశారు. విచారణ సందర్భంలోనే అధికారులు అనేక విషయాలను గుర్తించారు. తప్పుడు పత్రాలతో పరిహారం సొమ్మును పొందిన విషయం స్పష్టమైంది. పెళ్లి కాని యువతులూ పెళ్లైనట్లు చూపడం.. నకిలీ వివాహ శుభలేఖలను అచ్చువేసి పొందుపరచిన ఉదంతాలు స్పష్టమయ్యాయి. భార్యాభర్తలు విడాకులు తీసుకున్నట్లుగా చూపి రెండు లెక్కల్లో పరిహారం పొందిన అంశాలు బహిర్గతమయ్యాయి. ఇక్కడ కొన్ని అఫిడవిట్లు ప్రధాన భూమిక పోషించినట్లు పక్కాగా తెలుస్తోంది. కడప సహా అనంతపురం జిల్లాలోని తాడిపత్రి ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఇందులో ప్రధాన భూమిక పోషించినట్లు సమాచారం. వీటికంటే మించి పిల్లల పేర్లతోనూ పరిహారం పొందారని వెల్లడైంది. కేవలం 9-10 తరగతి చదువుకున్న విద్యార్థులనూ తప్పుడు పత్రాలతో పరిహారానికి అర్హులను చేసినట్లు సమాచారం. ఇక్కడ పత్రాలను మార్చేయడంలో కొందరు ఉపాధ్యాయులు సహకరించినట్లు విచారణాధికారులు గుర్తించారు. ఇంటర్మీడియట్ బోర్డు వద్ద పరిశీలిస్తే నకిలీల మాయాజాలం జరిగిన తీరు ఆధారాలతో బయటపడినట్లు విశ్వసనీయవర్గాలు స్పష్టం చేస్తున్నారు. ఇలా అడుగడుగునా అడ్డగోలుగా సాగిన అక్రమాలు అధికారుల విచారణలో వెల్లడయ్యాయి. ఆఖరుకు, 'ప్రత్యేకం' పేరుతోనూ కొందరు అధికారులు చెక్కులను సిద్ధం చేసుకున్నట్లు నిగ్గుతేల్చారు. మొత్తంగా 500 పైబడి చెక్కులు ఇదే రీతిలో ఉన్నట్లు విచారణలో వెలుగుచూసింది. మొత్తంగా ఇక్కడ రూ.50 కోట్ల వరకు అక్రమం జరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా రాష్ట్రంలోనే ప్రస్తుతం గండికోట పరిహారం అక్రమార్కులు సంచలనం కానున్నాయి. ఇందులో ఏ రీతిలో ఎక్కడెక్కడ ఎలా జరిగిందన్న దానిపై అధికారులు అధికారికంగా వివరాలు బయటపెట్టడం లేదు.

ప్రభుత్వానికి నివేదిక : విచారణ నివేదిక ప్రస్తుతం ప్రభుత్వానికి చేరింది. రెండ్రోజుల కిందట ఆ వివరాలను సీల్డ్‌కవర్‌లో పంపినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభుత్వ చర్యల కోసమే జిల్లా ఉన్నతాధికారులు ఎదురుచూస్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రి ఏ విధంగా స్పందిస్తారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే బాధ్యునిగా చేస్తూ జమ్మలమడుగు ఆర్డీవో వినాయకంను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు వెలువరించారు. ప్రస్తుతం ఇంకెవరు జాబితాలో ఉన్నారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఇక్కడ కొందరు ఉపాధ్యాయులు, తహసిల్దార్ల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అడ్డదారిలో పరిహారం పొందిన బాధ్యులపైనా క్రిమినల్ కేసుల నమోదు దిశగా అధికారవర్గాలు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాలు స్పష్టం చేస్తున్నాయి. పక్కదారి పట్టిన సొమ్మును రికవరీ చేసేందుకూ సిద్ధమైనట్లు సమాచారం. ఈ విషయమై జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడుతో 'ఈనాడు' మాట్లాడగా పరిహారం నివేదిక ప్రభుత్వానికి చేరిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు.

మంటపంపల్లెలో ఇరు వర్గాల ఘర్షణ

మంటపంపల్లె (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే : మండలంలోని మంటపంపల్లె గ్రామంలో ఇరు వర్గాల నడుమ ఆదివారం అర్ధరాత్రి ఘర్షణ జరిగింది. తమపై బలరాంతో పాటు మరికొంతమంది దాడి చేశారని అనుపంపల్లె పెంచలయ్య సోమవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై జె.ధనుంజయుడు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన డి.బలరాం తమపై పెంచలయ్య కుటుంబ సభ్యులు దౌర్జన్యం చేశారంటూ ఫిర్యాదు చేశారని చెప్పారు. పరస్పర ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై వివరించారు. రెండు వర్గాల గొడవలో గాయపడిన రాము, బలరాంను 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు.

మత్తు డ్రైవర్లకు జైలుశిక్ష

(మొదటి పేజీ తరువాయి) ఏడుగురిలో ఆరుగురికి పది రోజులు జైలు శిక్ష, ఒకరికి 15 రోజులు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున అపరాధ రుసుం విధించినట్లు కడప ట్రాఫిక్ డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. డీఎస్పీ వివరాల మేరకు. . మద్యం తాగి వాహనాలు నడపటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రాత్రి వేళల్లో ముమ్మరంగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కడపలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో మౌలాలి, దయానంద్, మహమ్మద్ గౌస్, రాజు, బహదూర్, సునీల్‌లకు 10 రోజులు, నారాయణరెడ్డి అనే వ్యక్తికి 15 రోజుల జైలు శిక్షతో పాటు రూ.2 వేల అపరాధ రుసుం విధించారని డీఎస్పీ చెప్పారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, జైలుపాలు కావద్దని సూచించారు.

చంద్రబాబుపైనే ప్రజల విశ్వాసం



సంబరాలు చేసుకుంటున్న తెదేపా మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీవాణి, కార్యకర్తలు

సుండుపల్లి, న్యూస్‌టుడే : నంద్యాల ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని, చంద్రబాబు నాయకత్వాన్ని మెచ్చి నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి పేర్కొన్నారు. సుండుపల్లిలో సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి, మహిళా నేత రోజా దిగజారుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారనేందుకు ఓటరు తీర్పే ఉదాహరణ అన్నారు. వైకాపా నేతల మోసపు హామీలను, విషప్రచారాన్ని ప్రజలు విశ్వసించలేదన్న విషయం తేటతెల్లమైందన్నారు. తెదేపా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనకు, చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు పట్టం కట్టారన్నారు. 2019లో ప్రజలు ఎవరి పక్షమో ఈ ఎన్నికలు తేటతెల్లం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు టి.శివారెడ్డి, నాయకులు పి.శంషుల్లాఖాన్, ఎం.వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెదేపా శ్రేణులు నంద్యాల విజయాన్ని పురస్కరించుకుని సుండుపల్లి కూడలిలో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు టి.శివారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ప్రకృతి విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలి

రాజంపేట, న్యూస్‌టుడే : ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఎ.పిచ్చియ్యచౌదరి సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విపత్తుల నిర్వహణపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు, తుపాను, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వాటి నుంచి మనల్ని మనం కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించేలా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.ప్రకాష్‌రాజ్, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ ఎ.నిర్మలమ్మ, కె.ఉమామహేశ్వరీ, స్టెప్ కార్యాలయ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ పిచ్చయ్యచౌదరి

మీకు తెలుసా?

ప్రాణ త్యాగానికి ప్రతీకగా ఆలయం


అచ్చయ్య, అచ్చమ్మ శిలలు

సుమిత్రానగర్ (బద్వేలు) న్యూస్‌టుడే: బద్వేలు పెద్ద చెరువుకు ఎంతో ప్రత్యేకత ఉంది. విశాలమైన ఈ చెరువు పరిసరాల్లో నాగరికత విస్తరించి ఉంది. దీని వెనుక ఇద్దరి ప్రాణత్యాగం ఉంది. కట్ట నిలవడానికి ఒకే పేరుతో ఉన్న ఆలుమగలు అచ్చమ్మ, అచ్చయ్య ప్రాణత్యాగం చేశారు. కట్ట తెగిపోకుండా నిలవడంతో వీరికి ఆలయాన్ని నిర్మించి పూజలు చేస్తున్నారు. మట్లి అనంతరాజు ఈ పెద్దచెరువు నిర్మించారు. అయినా తూర్పు కనుమల నుంచి నీటి ఉద్ధృతికి తెగిపోయేది. అనేకమార్లు తెగిన ప్రదేశంలో కట్టను సరిచేసినా మళ్లీ అదేపరిస్థితి. దీంతో గర్భిణీ, ఒకే పేరుకల భార్యాభర్తలు ప్రాణత్యాగం చేస్తే కట్ట నిలబడుతుందని రాజుకు స్వప్నం వచ్చిందని చెబుతారు. దీంతో రాజు ఈ విషయాన్ని రాజ్యంలో చాటింపు వేయించారు. ఈ నేపథ్యంలో అనంతరాజపురం పంచాయతీలోని బోయినపల్లెకు చెందిన అచ్చయ్య, అచ్చమ్మ ప్రాణత్యాగానికి ముందుకు వచ్చారు. కట్టతెగే ప్రదేశంలో సజీవంగా వీరు పడుకోగా వారిపై కట్టను నిర్మించారు. అప్పటినుంచి ఈనాటి వరకు ఆప్రదేశంలో ఎంత వరద వచ్చినా తెగలేదని స్థానికులు తెలిపారు. రాజు వీరి పేరుతో ఆ ప్రదేశంలో ఆలయాన్ని నిర్మించారు. కరవు సమయంలో ఈదేవాలయంలో స్థానికులు పూజలు చేయటం రివాజు.


బద్వేలు పెద్ద చెరువు కట్టపై అచ్చమ్మ, అచ్చయ్య పేరుతో నిర్మించిన ఆలయం

దుల్హాన్ పథకం.. పెళ్లి కష్టాలు దూరం



ఈ చిత్రంలో కన్పిస్తున్న వ్యక్తి దుల్హాన్ కింద లబ్ధిపొందిన వధువు. పేరు బాబమ్మ. ప్రొద్దుటూరు పురపాలక పరిధిలోని రెడ్డేలివీధిలో నివాసం ఉన్న ఈమె తలిదండ్రులు చిన్నబాబమ్మ, బాబయ్య. కూలీ పనులపై ఆధారపడిన కుటుంబం. తమ కుమార్తెకు పెళ్లి చేసిన తరువాత వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో రెండు నెలల క్రితం రూ.50 వేలు నగదు జమ అయిందని వీరు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దుల్హాన్ పథకం కింద తాము లబ్ధిపొందామని వారు ఆనందంగా తెలిపారు.





ఈ చిత్రంలో కన్పిస్తున్న యువతి ప్రొద్దుటూరు పురపాలికలోని నడింపల్లెలో ఉంటున్న సబిహా. పేదరికంలో మగ్గుతున్న ఈమె తల్లిదండ్రులు కూతురు పెళ్లి ఖర్చులకే ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో వార్డు కౌన్సిలర్ కందకూరు అనసూయ సహకారంతో దుల్హాన్ పథకం కింద తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో ఐదు నెలల క్రితం రూ.50 వేలు జమైందని, ఇది తమకు ఎంతో ఊరట కలిగించిందని లబ్ధిదారులు తెలిపారు.

గాంధీరోడ్డు (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: దారిద్ర్య రేఖ దిగువ (బీపీఎల్) పరిధిలోని పేద మైనార్టీ కుటుంబాలకు దుల్హాన్ పథకం ఆసన్నహస్తంగా నిలుస్తోంది. ఈ పథకం అమలులో జిల్లా రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. పేదరికం, ఆర్థిక ఇబ్బందులతో యువతుల వివాహంపై దిగులుచెందుతున్న తల్లిదండ్రులకు ఈ పథకం ఎంతగానో బాసటగా నిలుస్తోంది. ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలంటే అప్పులు చేయాల్సిన దురవస్థ నుంచి కొంతైనా ఊరటనిస్తోంది. ఈపథకం కింద పెళ్లి చేసుకున్న వధువు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో రూ.50 వేలు జమవుతోంది. ఈ నగదు సాయం వారిలో మనోధైర్యాన్ని నింపుతోంది..

2015 నుంచి అమలు

బియ్యంకార్డున్న మైనార్టీ కుటుంబాల్లో పెళ్లికాని యువతులకు ఆర్థికంగా వెలుసుబాటు కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం దుల్హాన్ పథకం ప్రవేశపెట్టింది. దీని అమలు కోసం కోసం 2015 ఏప్రిల్ నెలలో మైనార్టీ సంక్షేమం (ఎస్‌డీఎం) కింద 67 జీవోను జారీ చేసింది. ఈ పథకం కింద ప్రతి ఏడాది నిర్దేశించిన లక్ష్యం మేరకు లబ్ధిదారులకు ప్రయోజనం కల్పిస్తున్నారు. ఈ పథకానికి నిధులకు కొరత లేదు. సీనియార్టీ ప్రకారం దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని పెళ్లి కూతురు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో ఆన్‌లైన్ ద్వారా నగదు జమవుతుంది. పెళ్లి అయిన రెండు నెలల వ్యవధిలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులను పంపుకోవాల్సి ఉంటుంది.

అర్హులు వీరే

బియ్యం పత్రం కలిగిన మైనార్టీ కుటుంబాల్లోని పెళ్లికాని యువతులను మాత్రమే అర్హులుగా ఎంపిక చేస్తారు. దూదేకులు, ముస్లిం, దళిత క్రిష్టియన్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మసీదులు, చర్చిలకు సంబంధించి మత పెద్దల సమక్షంలో పెళ్లి తప్పనిసరి. ఖాజీ, ఫాస్టర్లు ధ్రువీకరించిన పెళ్లి పత్రం ఉంటేనే దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటారు. దీనిపై వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

మైనారిటీ యువతుల వివాహాలకు చేయూత

వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో రూ.50 వేలు జమ

రాష్ట్రంలోనే జిల్లా ప్రథమం



గత మూడేళ్లుగా..

జిల్లాలో గత మూడేళ్ల నుంచి వందల మంది మైనార్టీ కుటుంబాలకు చెందిన యువతులను ఈ పథకం కింద లబ్ధిదారులుగా ప్రయోజనం పొందారు. పెళ్లి చేసుకున్న యువతులకు భరోసా ఇస్తున్నారు. రూ.50 వేలు చొప్పున లబ్ధి చేకూర్చుతున్నారు.

సంవత్సరం	లక్ష్యం	సాధించినది	ఆర్థికసాయం (రూపాయల్లో..)
2015-16	331	331	1,65,50,000
2016-17	1,695	1,695	8,47,50,000
2017-18	1,283	530 (జులై)	2,65,00,000

దరఖాస్తులకు పత్రాలు

పెళ్లి చేసుకున్న మైనార్టీ యువతులు తమ దుల్హాన్ పథకం కింద నమోదు చేసుకోవాలి. దీనికి సంబంధించి దరఖాస్తుకు అనుబంధంగా కొన్ని పత్రాలు సమర్పించాలి. వాటిని తహసీల్దారుకు ఇచ్చిన తరువాత అన్ని అర్హతలున్నాయని ఆమోదం తెలుపుతారు. ఆ దరఖాస్తును రెండు నకళ్లు తీసుకువచ్చి జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయానికి స్వయంగా అందజేయాలి.

అనుబంధాలు

1. పెళ్లి కుమార్తె ఆధార్, బియ్యంకార్డు, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు
2. పెళ్లికుమారుడి ఆధార్ పత్రం మాత్రమే
3. పెళ్లి కూతురు వ్యక్తిగత బ్యాంకు ఖాతా నకలు పత్రం
4. ఖాజీ, ఫాస్టరు ధ్రువీకరించిన పెళ్లి పత్రం
5. వివాహ పత్రిక
6. పెళ్లి చిత్రాలు

ప్రచారం చేస్తున్నాం

దుల్హాన్ పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నాం. చర్చి, మసీదులకు వెళ్లి ప్రచారం చేస్తున్నాం. దీంతో గత రెండేళ్ల నుంచి జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయగలుగుతున్నాం. ఈ పథకం లక్ష్య సాధనలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం. నిధులకు కొరత లేదు. సీనియార్టీ ప్రకారం నగదు చెల్లింపు పారదర్శకంగా జరుగుతోంది.

- ఖాదర్ బాషా, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి.



పేరులో ఏముంది

వేములయ్య పేరున వేములూరు


వేములమ్మ పక్కన పోతురాజు, పోలేరమ్మ విగ్రహాలు

అట్లూరు మండలంలోని సగిలేరు నది ఒడ్డున వేములయ్య కుటుంబంతోపాటు కొన్ని దశాబ్దాల క్రితం జీవించారు. దీంతో వేములయ్య పేరుతో వేములూరు స్థిరపడింది. నది సమీపంలో వ్యవసాయం చేసుకుంటూ అనేక కుటుంబాలు గ్రామంలో విస్తరించాయి. పెరుగుతున్న జనాభాతోపాటు గ్రామాన్ని అప్పట్లో దక్షిణ వైపు వేములూరు అభివృద్ధి చెందింది. ఆపై కొన్నేళ్లకు సగిలేరు నది వెంట ఒక రాతి శిల కొట్టుకు వచ్చింది. స్థానికులు దాన్ని గుర్తించి ఈ శిలను వేములమ్మగా స్థానికులు పేరుపెట్టి వేములూరు, సగిలేరు నది మధ్యలో వేములమ్మ దేవాలయాన్ని నిర్మించారు. అమ్మవారి దీవెనలు పొందితే కోరిన కోర్కెలు నెరవేరతాయని స్థానికుల నమ్మకం. గ్రామంలో వేములమ్మ తిరుణాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ నది వెంట మరో విగ్రహం కొట్టుకురాగా ఏటి గంగమ్మ పేరుతో గ్రామ సమీపంలో స్థానిక భక్తులు ప్రతిష్ఠించారు.

- అట్లూరు, న్యూస్‌టుడే



పశువుల పోషణ లేక నాగలి లాగి దున్నకం | **వ్యవసాయంలో కొరవడిన పశువుల సేద్యం** | **దుక్కి చేస్తేనే కలుపు నివారణ**

హల ధారి


కలుపు నివారణకు గొర్రును లాగుతున్న రైతు

ట్రాక్టరు నాగలిపోయిన మూడుకార్ల గొర్రు

రాయచోటి, న్యూస్‌టుడే: పంటల సాగులో కర్షకుల కష్టాలకు హద్దుల్లేవు. రైతుకు పెద్దన్నగా చేదోడుగా నిలచిన కాడెద్దులు కరవయ్యాయి. పశు పోషణకు గ్రాసం కొరత ఒక వైపు పీడిస్తున్నా మరో వైపు సేద్యపు పశువుల ధరలు సామాన్య రైతుకు అందుబాటు కాని ధరలతో వ్యవసాయంలో కాడెద్దుల కదలిక కనుమరుగవుతోంది. ఫలితంగా పంట సాగుకు యంత్రాలను వినియోగిస్తున్నా అందులో కలుపు నివారణకు పూర్వం వాడే గుంటకలు(ఎద్దులతో లాగే దిండు) వేయలేకపోతున్నారు. కరవు పీడిత ప్రాంతంగా పేరొందిన రాయచోటి, లక్కిరెడ్డిపల్లె ప్రాంతాల్లో ఇటీవల ఆరుతడి పంటలే అధికమయ్యాయి. వీటిలో ప్రధానంగా టమోటా, మిరప, వంగ, బెండ, కాకర వంటి తోటల సాగు పెరిగింది. వీటిలో సాళ్ల మధ్య నీటి తడలతో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఎద్దుల సేద్యంతో తొలగించాల్సిన కలుపు మొక్కలను రైతులే స్వల్ప పాటి గుంటక(మూడు పదునైన ఇనుప కార్లు)తో కూడిన గుంటకు తయారు చేసుకుంటున్నారు. కూరగాయల తోటల సాగు సాళ్ల మధ్యలో ఎద్దులు, ఇతరుల సహాయం లేకుండానే గుట్టకపై బరువెత్తి రైతే పొలంలో ఇలా లాగి కలుపును స్వయంగా నివారించుకుంటున్నారు. పశువుల అవసరం లేకపోవడమే కాకుండా నాగలి పట్టి దున్నకం చేయాల్సిన పని లేకుండా చక్కబడుతోందని తోటలు సాగు చేసిన రైతులు అంటున్నారు.

రోజుకు ఎకరా పొలం దున్నేస్తా

పొలంలో దున్నకం చేయాలంటే కాడెద్దులు అవసరం రూ.70 వేలు పెట్టినగాటికి సేద్యపు గొడ్డు దొరికే పరిస్థితి లేదు. దున్నకం, సాళ్లు యంత్ర పరికరాలతో చేయించుకొంటున్నాం. తోటలలో కలుపు తీసేందుకు సులువుగా ఉండేలా మూడు ఇనుప కార్లతో కూడిన గుంటకను తయారు చేయించుకున్నా. తోటలో తడి ఉన్న సమయంలో కలుపు నివారించేందుకు రోజు ఎకరా పొలం తక్కువ కాకుండా దున్నకం చేస్తున్నా. కూలీల అవసరం తగ్గిపోయి సేద్యపు ఖర్చు తగ్గుతోంది. ఇలాంటి పరికరాలు ప్రభుత్వం ఉద్యాన తోటలు సాగు చేసే రైతులకు ఉచితంగా అందిస్తే ఉపయుక్తంగా ఉంటుంది.



-వి.వెంకటరమణ, ఉద్యాన రైతు, అడవికమ్మపల్లి


రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా అప్పటి మైదుకూరు డీఎస్పీ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శివశంకర్ ర్యాలీ నిర్వహించారు.

ఇంటర్ చదువుతున్న విద్యార్థిని రోడ్డు ప్రమాదం కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. రెండు కాళ్లను పనిచేయకుండా చేసింది. అయినా ఆయన అధైర్యపడలేదు. చేతనైనంత మేరకు పదిమందిలో చైతన్యం కల్పించాలని నిర్ణయించుకున్నారు. తనలాగా ఎవరూ అవగాహన లోపంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో చిక్కుకోవద్దని చైతన్యం కల్పిస్తున్నారు ఆయనే పోరుమామిళ్లక చెందిన శివశంకర్. ఈయన గురించి వివరాలు పరిశీలిస్తే..

- న్యూస్‌టుడే పోరుమామిళ్ల

శివశంకర్.. గుణపాఠం


పోరుమామిళ్ల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న శివశంకర్

పోరుమామిళ్ల పట్టణం రెడ్డినగర్ కాలనీకి చెందిన శివశంకర్ రహదారి ప్రమాదంలో రెండు కాళ్ల స్పర్శను కోల్పోయారు. దీంతో ఆయన కనీసం నిలబడ లేరు. ఇతరుల సహాయం లేనిదే చక్రాల కుర్చీలో సైతం తిరగలేరు. అయినా అధైర్యపడకుండా పదిమందికి ఉపయోగపడుతున్నారు. తనలాగా ఎవ్వరూ ప్రమాదాల్లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడకుండా ఉండాలని చైతన్యం కల్పించేందుకు శ్రీకారం చుట్టారు. తాను నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యం ప్రమాదం కారణంగా నీరుగారిపోయిందని చెబుతున్నారు. శివశంకర్ తల్లిదండ్రులు వెంకటయ్య, చెన్నకృష్ణమ్మ. కుటుంబ సభ్యులు, పోలీసుల సహకారంతో ప్రతి కళాశాలలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. తండ్రి వెంకటయ్య భాకరాపేట బెటాలియన్‌లో ఏఆర్ ఎస్.ఐ.గా పనిచేస్తున్నారు. శివశంకర్ జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ర్యాలీలు, సదస్సులకు హాజరవుతున్నారు. తనకు సొంత కారు ఉంది. దీన్ని కిరాయికి నడుపుతూ వచ్చిన డబ్బులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. 2010లో శివశంకర్ ఇంటర్ చదువుతుండగా ద్విచక్ర వాహనంపై మిత్రులతో కలిసి వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో శివకు తీవ్రగాయాలయ్యాయి. నెల రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆ సందర్భంగా వైద్యులు చెప్పిన మాటలు తనకు వణుకు పుట్టించాయని శివశంకర్ తెలిపారు. మంచం, చక్రాల కుర్చీకే పరిమితమవుతారని వైద్యులు తేల్చిచెప్పారు. ఆ తరువాత అనేక ఆసుపత్రుల్లో చూయించుకున్నా అదే సమాధానం ఎదురైంది. దీంతో చేసేదేమీలేక ఇంటికి తిరిగివచ్చారు. ఆపై ఐపీఎస్ అధికారులు అప్పలనాయుడు, ఆర్కే మీనా స్ఫూర్తితో శివశంకర్ అవగాహన సదస్సులకు శ్రీకారం చుట్టారు. శివశంకర్ చక్రాల కుర్చీలో ఉంటూ తనలాగా ఎవరూ ఇలా కాకుండా ఉండాలంటే ప్రమాదాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ, పోలీసులను సహకరించాలని కోరారు. రాష్ట్రస్థాయిలో డీఐజీ, ఐజీ, జిల్లా ఎస్పీని కలిసి ప్రమాదాల నివారణపై కళాశాల స్థాయిలోనే అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో సుమారు 20 వరకు అవగాహన సదస్సుల్లో పాల్గొని తన సందేశాన్ని యువతకు అందించారు. దశలవారీగా అన్ని కళాశాలల్లో ప్రమాదాల నివారణపై యువతకు అవగాహన కల్పించటానికి తన వంతు కృషి చేస్తామని శివశంకర్ తెలిపారు. జిల్లాలోని వికలాంగులకు కూడా తన వంతు సేవలందిస్తున్నారు. వికలాంగులకు పాఠశాలలు, కళాశాలలో రాకపోకల సందర్భంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందులను తొలగించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ర్యాంపులను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, మంత్రి నారాయణకు వినతి పత్రం అందజేశారు. తోటి వికలాంగులకు తన వంతు సేవలందిస్తున్నారు.

పచ్చటి ప్రకృతి.. గలగలపారే సెలయేళ్లు.. చెంగుచెంగున ఎగిరే లేగదూడలు, సందడి చేసే పక్షుల కేరింతలు.. జీవన పోరాటంలో మనుషులు, జంతువులు, పక్షుల విన్యాసాలు.. చూస్తే హృదయంపై చెరగని ముద్రవేస్తాయి. వీటన్నింటినీ చూసేభాగ్యం కళ్లున్నవారికే సాధ్యం. వివిధ కారణాలతో దృష్టిలోపం కలిగిన అభాగ్యుల జీవన పోరాటం విభిన్నం. అయినా కొందరు అసాధారణ ప్రతిభ చూపుతూ స్థానికుల ప్రశంసలు పొందుతున్నారు. అందులో అట్లూరు మండలానికి చెందిన చౌకదుకాణం డీలరు అయ్యవారయ్య ఒకరు. ఈయన జీవనశైలిని పరిశీలిస్తే..

- న్యూస్‌టుడే అట్లూరు

భళా.. అయ్యవారయ్య



అట్లూరు మండలానికి చెందిన అయ్యవారయ్యది నిరుపేద కుటుంబం. అంధుడైనా గాయకుడిగా, కథలు, పాటల రచయితగా పేరొందారు. ప్రస్తుతం మండలంలోని కోనరాచపల్లె రేషన్‌షాపు డీలరుగా మెరుగైన సేవలందిస్తూ స్థానికులు, అధికారుల నుంచి ప్రశంసలు పొందుతున్నారు.

నగదు రహిత లావాదేవీలు

ప్రభుత్వం అందించే సరకులకు రేషన్‌పత్రం తీసుకెళితే చాలామంది డీలర్లు వెనక్కు పంపిస్తున్నారు. ఈయన మాత్రం రెండు కళ్లు కనిపించకపోయినా నగదు రహిత లావాదేవీలే నిర్వహిస్తారు. దీనికితోడు లబ్ధిదారుల గొంతు ఆధారంగా వారి రేషన్ పత్రం సంఖ్య ఠక్కున చెప్పేస్తారు. నగదు రహిత లావాదేవీల్లో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ రేషన్ దుకాణానికి తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో రాత పరీక్షల్లో అయ్యవారయ్య ప్రథమ స్థానంలో నిలిచి నియమితులయ్యారు. నాటి రాజంపేట ఆర్డీవో ప్రీతి మీనన్ ఈయన చురుకుదనాన్ని గమనించి నియామక పత్రాలు అందజేశారు. చౌక దుకాణాల నిర్వహణలో వస్తున్న మార్పులను ఈయన అందిపుచ్చుకుంటున్నారు. ఈ పాస్ యంత్రంలో పత్రం సంఖ్య నమోదు, సభ్యుల గుర్తింపు, బ్యాంకులను ఎంపిక చేసి లబ్ధిదారులకు బియ్యం అందిస్తున్నారు. కోనరాచపల్లె రేషన్‌షాపు పరిధిలో 380 పత్రాలున్నాయి. ఈ కుటుంబాలకు చెందిన ఎవరొచ్చినా పత్రం లేకుండానే బియ్యం అందిస్తూ నగదు రహితంగా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఆధార్ సంఖ్యను అయ్యవారయ్యకు ఒకసారి చెప్పామంటే రోబోలా ఫీడ్ చేసుకుని చెప్పగలుగుతున్నారు. మండలంలోని అధికారులు, ఇతరుల చరవాణి సంఖ్యలను సుమారు వేయి వరకు జ్ఞాపకం పెట్టుకుని ఇట్టే చెప్పేస్తారు. జిల్లా, మండల స్థాయిల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిమిత్తం స్థానికులు అయ్యవారయ్యను వెంట తీసుకెళ్లి చక్కబెట్టుకుంటున్నారు.

నగదు రహితంలో ప్రథమం

వంద శాతం నగదు రహితంగా బియ్యం పంపిణీ చేయగలిగారు. దీంతో మండలంలోని డీలర్లు, రెవెన్యూ అధికారులు ఈయన్ను అభినందించారు. రెండుమార్లు తహసీల్దారు ఈశ్వరయ్య డీలర్ల సమావేశంలో అయ్యవారయ్యను సన్మానించారు. అంధుడైన అయ్యవారయ్య, వంద శాతం నగదు రహితంగా లావాదేవీలు నిర్వహించటం జిల్లాలోనే ఆదర్శనీయమని తహసీల్దారు తెలిపారు. చౌకదుకాణంలో లబ్ధిదారులకు సమస్యలు తలెత్తకుండా, రేషన్ పత్రాల సమస్యలు రెవెన్యూ కార్యాలయానికి ఎప్పటికప్పుడు సరిచేసి పంపిస్తున్నారు. ప్రతినెలా 15వతేదీలోగా బియ్యం తీసుకెళ్లనివారికి ఫోన్లు చేసి వంద శాతం పంపిణీ చేస్తున్నారు.

తీయని పాటలకు పెన్నిధి

అయ్యవారయ్య తల్లి పండ్లు, కూరగాయలు గంపలో పెట్టుకుని ఊరూరా తిరిగి అమ్ముకుంటూ ఇతన్ని పోషించారు. గతంలో ఈయన చక్కటి పాటలు రాశారు. తన చీకటి జీవనంపై చక్కటి పాట పాడుతుంటే ఎవర్నికైనా కన్నీరు రాకమానదు. ఇతను రచించిన ఒక పాటను రూ.5 వేలతో కొనుగోలు చేసి ప్రముఖ హీరో ప్రేమ పాటకు కొన్ని మార్పులు చేసి పెట్టారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో పాటలు, కథలు రాయటం పక్కనపెట్టారు. పదో తరగతి వరకు మసగ్గా కళ్లు కనిపించాయని, ఆపై పూర్తిగా కనిపించటంలేదని ఈయన తెలిపారు. అంధుడిగానే డిగ్రీ పూర్తి చేసినట్లు తెలిపారు.



తండ్రి వద్దన్నా మనువాడా..

మాది నెల్లూరు జిల్లా. మానాన్న సుబ్బయ్య అంధుడితో పెళ్లికి ఇష్టపడలేదు. పెళ్లి చూపుల్లో అయ్యవారయ్య గుణగణాలు నచ్చి తండ్రి వారించినా పెళ్లి చేసుకున్నాను. అంధత్వం ఏనాడు ఇబ్బంది అవలేదు. అన్ని అవయవాలు పనిచేసే వ్యక్తితో మాఅక్కకు పెళ్లి చేస్తే అతను తాగుడుకు బానిసై భార్యను చంపేశారు. ఈ ఘటనతో అంధుడైనా ఎలాంటి వ్యసనాలు లేని వ్యక్తిని మనువాడాలని నిర్ణయించుకున్నా. మా అక్క పద్మ మృతి తరువాత అనాథలైన ఇద్దరు పిల్లలను మేమే పోషిస్తున్నాం.

సంపూర్ణ (అయ్యవారయ్య భార్య), కోనరాచపల్లె


ఈ పాస్ యంత్రంతో బయోమెట్రిక్ తీసుకుంటున్న డీలరు

మరచినా ఆయన వదలడు



రేషన్ దుకాణం బియ్యం మేము మరచినా అయ్యవారయ్య తీసుకువెళ్లే వరకు వదలరు. మాకు రేషన్ కార్డు లేకపోతే దరఖాస్తు చేసి ఇప్పించారు. కళ్లు కనిపించకపోయినా మండలంలో అధికారులందరి ఫోన్ నెంబర్లు చెబుతారు. ఈయనకు రేషన్‌షాపు వచ్చాక పత్రాన్ని మరచిపోయాం. మాఫోన్, బ్యాంకు అకౌంట్లు సైతం ఆయన చెబుతారు. ఆశ్చర్యం పోవటం మావంతైంది. -**నాగేంద్ర, కోనరాచపల్లె**

ముఖ్యమంత్రులను కలిశా..

వికలాంగుల కోటాలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగం కోసం పలుమార్లు దరఖాస్తు చేశా. ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డిల వద్దకు నేరుగా వెళ్లి ఉద్యోగం కోసం అభ్యర్థించా స్పందన లేదు. రేషన్‌షాపు డీలర్లకు కనీస వేతనం ప్రకటించాలి. - అయ్యవారయ్య, డీలరు, కోనరాచపల్లె.

1న సీపీఎస్ రద్దుకు మిలియన్ మార్చ్

అరవిందనగర్, (కడప), న్యూస్‌టుడే : పాత పింఛను విధానాన్ని అమలు చేస్తూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించే మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పిలుపునిచ్చారు. కడపలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఇందులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులకు జీవిత భద్రత లేకుండాపోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షా అరవై వేల మంది ఉద్యోగులకు పింఛను సౌకర్యాన్ని కోల్పోయారన్నారు. పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తలపెట్టిన సమ్మెకు ఉద్యోగులు విధిగా హాజరుకావాలన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయకుమార్, సుబ్బరాజు మాట్లాడుతూ సీపీఎస్ కోసం ఉద్యోగులు చేస్తున్న పోరాటాలకు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. నాయకులు సీవీరమణ, వెంకటసుబ్బయ్య, శ్రీహరి ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా

సెప్టెంబరు 1 నుంచి రైతు సంఘం వారోత్సవాలు

బిల్టప్ (కడప), న్యూస్‌టుడే : సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకు ఏపీ రైతు సంఘం వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర తెలిపారు. సోమవారం కడపలోని కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి అనుసరించాల్సి పద్ధతులపై చర్చిస్తామని చెప్పారు. రైతులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రమణ, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్రై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగ్రై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,**10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

maa — ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO — ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై అశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యురాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

నివారణకు..

- ★ గుడ్ల సముదాయాలను ఏరివేయాలి.
- ★ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి.
- ★ ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
- ★ ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.
- ★ పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిపైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, ఆర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు అశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారిండం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. **– న్యూస్‌టుడే, హాలహర్వి**

రూ.5 కోట్ల నిధులున్నా.. అడుగుపడని పనులు

దారుణంగా దెబ్బతిన్న అన్నమయ్య జలాశయం రోడ్డు

పల్లె ప్రజల నరకయాతన.. తొంగిచూడని పర్యాటకులు

సీఎం శంకుస్థాపన చేసినా ఫలితం శూన్యం



రాజంపేట మండలం నవోదయ పాఠశాలకు సమీపంలో జలాశయ రహదారి దుస్థితి ఇది..



బాలిరెడ్డిగారిపల్లెకు సమీపంతో రహదారి.. ఇలా ఉంటే ఆటోలు వస్తాయా..



చినుకు పడితే ప్రయాణం నరకం

రాజంపేట, న్యూస్‌టుడే : మారుమూల గ్రామాలకు సైతం నేడు సిమెంటు, తారురోడ్లు సమకూరుతున్నాయి. రవాణా వ్యవస్థ మెరుగుపడుతోంది. అలాంటిది జిల్లాలో కీలకమైన జలవనరు.. నిత్యం వందలాదిమంది సందర్శించే పర్యటక ప్రాంతమైన అన్నమయ్య జలాశయానికి మాత్రం దశాబ్దాలు గడుస్తున్నా.. సరైన రహదారి మాత్రం లేదు. అడుగడుగునా గుంతలు పడి.. కోతకు గురై దారుణంగా దెబ్బతిన్న అధ్వాన దారే దిక్కయింది. ఈ మార్గంలో పలు గ్రామాలున్నాయి. ఆయా పల్లెల ప్రజలతో పాటు ప్రాజెక్టును చూసేందుకు వెళ్లే పర్యటకులు అవస్థలు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు.. అధికారుల అలసత్వం.. ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది.. ఈ రోడ్డుపై వాహనాలు వెళ్లలేవు. ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్నా కష్టమే. ప్రజల ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. గతేడాది నవంబరు 26న సీఎం చంద్రబాబునాయుడు ఈ పనులకు శంకుస్థాపన చేశారు.. దీంతో.. హమ్మయ్యా మా సమస్యలు వక తీరతాయి. మంచి రహదారి అందుబాటులోకి వస్తుందని భావించారు. సీఎం శంకుస్థాపన చేసి ఏడాది కావస్తున్నా ఎందుకనో పనులు ప్రారంభం కాలేదు. ఫలితంగా అన్నమయ్య జలాశయం మార్గంలో వెళ్లే ప్రజల కష్టాలు ఇప్పట్లో తీరే పరిస్థితి కనిపించడం లేదు.

6.5 కి.మీ.. రూ.4.95 కోట్లు : రాజంపేట మండలం ఆకేపాడు క్రాస్ రోడ్డు నుంచి అన్నమయ్య జలాశయం వరకు 15 కిలోమీటర్ల దూరం ఉంది. ఇందులో తొలివిడతగా అధ్వాన్నంగా ఉన్న క్రాస్ రోడ్డు నుంచి నవోదయ పాఠశాల వరకు సుమారు 6.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.4.95 కోట్లతో మూడు నెలల క్రితం టెండర్లు పిలిచారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొనే వ్యక్తులకు ఉండాల్సిన అర్హతల విషయంలో కొంత హైడ్రామా చోటుచేసుకుంది. ఈ టెండర్లలో ఎవరూ పాల్గొనకుండా ఉండేలా అధికారులు షరతులు విధించారంటూ వైకాపాకు చెందిన కొందరు కోర్టును ఆశ్రయించారు. టెండర్ల షరతుల్లో వెలుసుబాటు తెచ్చుకున్నారు. అనంతరం టెండర్లు సాఫీగా జరిగాయి. వీటిని తెరచి పనులు ప్రారంభించాల్సిన అధికారులు న్యాయపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని మొన్నటి వరకు ఆ పని చేయలేదు పనులు ప్రారంభిచలేదు.

విద్యార్థులు.. ప్రజల అవస్థలు : అన్నమయ్య జలాశయం రహదారి ప్రస్తుతం ఒకే వరుసలో ఉంది. ఎటు చూసినా గుంతలే. .వర్షం కురిస్తే వాగును తలపిస్తుంది. అసలు ఇది రోడ్డేనా అన్న సందేహం కలుగుతుంది. ఈ ప్రాంతాలకు బస్సులు సౌకర్యం అంతంత మాత్రమే. ఒకప్పుడు ఆటోలు ఇబ్బడి ముబ్బడిగా తిరిగేవి. ఈ కారణంగానే బస్సులను తగ్గించారు. ఇప్పుడు రోడ్డు దెబ్బతినడంతో ఆటోలు కూడా తిరగడం లేదు. దీంతో హస్తవరం, బాలిరెడ్డిగారిపల్లె, ఈడిగపల్లె తదితర గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డబ్బు ఎక్కువ ఇస్తామన్నా ఆటోల వాళ్లు రామంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది విద్యార్థులు చదువుల కోసం రాజంపేట పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారు. ఎరువులు, ఇతర అవసరాల కోసం రైతులు పట్టణానికి వస్తుంటారు.. బస్సులు లేక.. ఆటోలు తిరగక ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం విద్యాలయాలకు చేరుకునే సరికి తరగతులు మొదలైపోతున్నాయని, సాయంత్రం ఇంటికి చేరుకునే సరికి రాత్రి 8 అవుతోందని విద్యార్థులు వాపోతున్నారు. దీంతో బాలికలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ముఖం చాటేస్తున్న పర్యటకులు

అన్నమయ్య జలాశయం సందర్శన కోసం గతంలో రోజూ వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వెళ్లేవారు. ప్రస్తుతం అధ్వాన దారి కారణంగా ఇటువైపు వచ్చేవారు తగ్గిపోయారు. జలాశయం అధికారులు సైతం ఈ మార్గంలో రాలేక మరో మార్గం ద్వారా చేరుకుంటున్నారంటే ఈ రోడ్డు ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. ఒక వరుస రహదారిని రెండు వరుసలుగా అభివృద్ధి చేయాలని టెండర్లు పిలిచారు. పనులు ప్రారంభం కాకపోవడం వల్ల నెలకొన్న ఆటంకాలు, ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ దృషిసారిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ రహదారికి మోక్షం కలుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

టెండర్లు తెరిచారు..

ఆకేపాడు క్రాస్ రోడ్డు నుంచి నవోదయ వరకు జలాశయ రహదారి నిర్మాణానికి నిర్వహించిన టెండర్లను ఇటీవల తెరిచారు. ఇప్పుడు తదుపరి ప్రక్రియ సాగుతోంది. అన్నీ పూర్తయ్యాక పనులు చేపడతాం. సాధ్యమైనంత త్వరగా పనులు చేయిస్తాం. ప్రజలకు ఇబ్బందిలేకుండా చేస్తాం.

- యు.రమేష్, అన్నమయ్య జలాశయ ఈఈ, రాజంపేట

విజృంభించిన చిత్తూరు బౌలర్లు



చిత్తూరు పశ్చిమగోదావరి జట్ల మధ్య జరుగుతున్న ఆట

కడప క్రీడలు, న్యూస్‌టుడే : అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కడప వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో చిత్తూరు, పశ్చిమగోదావరి జట్ల మధ్య జరుగుతున్న ఆటలో 288/9 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆట ప్రారంభించిన చిత్తూరు జట్టు కేవలం 10 పరుగులు మాత్రమే జోడించి మిగతా వికెట్ కోల్పోయింది. చిత్తూరు జట్టు బ్యాటింగ్‌లో కరణ్ కన్నన్ 43 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. పశ్చిమగోదావరి బౌలింగ్‌లో లిఖిత్ సాయిరాజ్ 49 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు, రూపేష్ 36 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు 72.3 ఓవర్లలో 107 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. పశ్చిమగోదావరి జట్టు బ్యాటింగ్‌లో శశాంక్ 21 పరుగులు (2 ఫోర్లు, 1సిక్స్), సత్యదేవ్ 16 పరుగులు (2 ఫోర్లు) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. చిత్తూరు జట్టు బౌలింగ్‌లో దీపక్ రామానుజ 18 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు, జావేద్ 25 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశారు.. ఆ వెంటనే ఫాలోఆన్ భారిన పడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 33 ఓవర్లలో 81 పరుగులు చేసింది. చిత్తూరు బౌలింగ్‌లో దీపక్ రామానుజ 17 పరుగులు ఇచ్చి ఒక వికెట్, కరణ్ కన్నన్ 22 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశారు.

స్కోరు వివరాలు : చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్- 298/10, పశ్చిమగోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్- 107/10, పశ్చిమగోదావరి జట్టు రెండవ ఇన్నింగ్స్-81/2

హోరాహోరీగా నెల్లూరు, తూర్పుగోదావరి జట్ల ఆట : కడప కేఎస్ఆర్ఎం మైదానంలో నెల్లూరు, తూర్పుగోదావరి జట్ల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్‌లో 4/2తో ఓవర్‌నైట్ స్కోరు ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు 67.3 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌట్ అయింది. తూ.గో. బ్యాటింగ్‌లో పాండు రంగరాజు 66 పరుగులు (12 ఫోర్లు), విజయ్ 34 పరుగులు (5 ఫోర్లు) చేశారు. నెల్లూరు జట్టు బౌలింగ్‌లో అజిత్‌బాబు 29 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు, ఫర్హాత్ ఖాదరి 35 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసి తూగో (జట్టును కుప్పకూల్చారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో సాయి మీనేష్ రెడ్డి 23 పరుగులు (4 ఫోర్లు) చేశాడు. తూర్పుగోదావరి జట్టు బౌలింగ్‌లో సూర్యచైతన్య 15 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశాడు.



బౌలింగ్‌లో 4 వికెట్లతో అదరగొట్టిన దీపక్ రామానుజ

స్కోరు వివరాలు : నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్- 140/10, తూర్పుగోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్- 141/10, నెల్లూరు జట్టు రెండవ ఇన్నింగ్స్- 54/4

శతక్కొట్టిన నితీష్‌కుమార్.

మరోవైపు స్థానిక కేవోఆర్ఎం మైదానంలో విశాఖపట్నం, కృష్ణా జట్ల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్‌లో 83/4 ఓవర్‌నైట్ స్కోరుతో ప్రారంభించిన కృష్ణా జట్టు 76.3 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. కృష్ణా జట్టు బ్యాటింగ్‌లో సుభాని 45 పరుగులు (5 ఫోర్లు), సుశాంత్‌నాయుడు 21 పరుగులు (3 ఫోర్లు) చేశారు. విశాఖ బౌలింగ్‌లో శ్రీకర్‌సాయిరెడ్డి 39 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. విశాఖపట్నం జట్టు 76.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 210 పరుగులకు చేసింది. విశాఖ జట్టు బ్యాటింగ్‌లో చరిత్ 28 పరుగులు (4 ఫోర్లు), నితీష్ కుమార్‌రెడ్డి 138 పరుగుల (23 ఫోర్లు)తో నాటౌట్‌గా నిలిచాడు. కృష్ణా జట్టు బౌలింగ్‌లో సుభాని 40 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, శ్రీచక్రి 34 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు.

స్కోరు వివరాలు : విశాఖపట్నం జట్టు మొదటి ఇన్నింగ్స్- 88/10, కృష్ణా జట్టు మొదటి ఇన్నింగ్స్- 130/10, విశాఖపట్నం జట్టు రెండో ఇన్నింగ్స్- 210/8.

విదేశాలకు పండ్ల ఎగుమతికి సన్నాహాలు



నాబార్డ్ ప్రతినిధులతో చర్చిస్తున్న ఏపీఎంఐపీ పీడీ, ఉద్యానశాఖ అధికారులు

పులివెందుల, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలోని పండ్ల తోటల దిగుబడిని విదేశాలకు ఎగుమతి చేసే సౌకర్యం కల్పించి, గిట్టుబాటు ధరతో రైతుల ముఖంలో చిరునవ్వులు పూయించే దిశగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఏపీఎంఐపీ పీడీ మధుసూదన్‌రెడ్డి వెల్లడించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన పండ్ల దిగుబడిని విదేశాలకు ఎగుమతి చేసే క్రమంలో ప్యాకింగ్(గ్రేడింగ్) చేసే నిమిత్తమై పులివెందుల, రాయచోటి, రైల్వేకోడూరు సమీపంలో ఉండే శెట్టిగుంట తదితర ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్, రాజంపేట, మైదుకూరు ప్రాంతాల్లో కలెక్షన్ కేంద్రాలు(దిగుబడి సేకరించే కేంద్రాలు) ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్, కలెక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రాజెక్టు కార్యక్రమాన్ని నాబార్డుకు అప్పగించినట్లు ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్ స్థానిక మార్కెట్‌యార్డులో ఉన్న గోదాంలో ఏర్పాటుచేసే నిమిత్తమై సోమవారం ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్, ఏడీ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు ఏడీ శ్రీకాంత్‌రెడ్డి, నాబార్డ్ కన్సల్‌టెన్సీ సర్వీసెస్ ప్రతినిధులు శిల్ప, శుభమ్‌లతో కలసి ఆయన పరిశీలించారు. మార్కెట్‌యార్డులో ఉన్న ఏ గోదాంలో ప్యాక్‌హౌస్‌కు సానుకూలంగా ఉంటుందో అని వారితో కలసి ఆయన క్షుణంగా పరిశీలించారు. అనంతరం ఏపీఎంఐపీ పీడీ మాట్లాడుతూ పులివెందుల ప్రాంతం నుంచి అరటి, చీని, రాయచోటి ప్రాంతం నుంచి మామిడి, రైల్వేకోడూరు ప్రాంతం నుంచి బొప్పాయి, మామిడి, రాజంపేట నుంచి నిమ్మ, అరటి, మైదుకూరు ప్రాంతం నుంచి నిమ్మకాయల దిగుబడిని విదేశాలకు ఎగుమతి చేసేలా వ్యాపారస్థులను ప్రోత్సహించనున్నట్లు ఆయన చెప్పారు. ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్, కలెక్షన్ కేంద్రాలను వ్యాపారులకు అద్దెకు ఇచ్చి, ఈ ప్రాంత దిగుబడిని విదేశాలకు ఎగుమతి చేసే మౌలికవసతులు ఈ కేంద్రాల్లో ఏర్పాటుచేస్తామన్నారు. దిగుబడిని ఎగుమతి చేసే క్రమంలో కావాల్సిన సామగ్రి, మౌలిక వసతులు ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేసేందుకు అయ్యే ఖర్చునంతా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు.

Junior Inter

STUDY PLAN

Physics

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- ✪ Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- ✪ For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- ✪ Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- ✪ Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- ✪ For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant $\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

- ★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

(Chapters 1–4: *Core chapters in Physics*)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

- ★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- ■ Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



- ★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

- ★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

- ★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.
- ★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$
- ★ Solid angle $(\Omega) = \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$


- ★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)
- ★ In calculating the errors in series combination of two springs, use the formula

$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$


(obtained by differentiation).

(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

- ★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.
- ★ For an object which is speeding up,



- ★ For an object which is slowing down



- ★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.
- ★ In the formulae such as $S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

- ☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)
- ☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)
- ☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)

- ★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.
- ★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.
- ★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$


2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

- ★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.
- ★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).
2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).
3) GEM forces are field forces (forces which require no physical contact)

- ★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.
- ★ Non-conservative forces are friction, air resistance & viscous drag.
- ★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



- ★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.
- ★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.
- ★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

ప్రతిభ

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూయేషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.


★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం.. కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!


- బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?


a



b



c



జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

- కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: **ఒకే ఒకటి:** 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! **ఎవరుభిన్నం :** a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

విద్యుత్తు ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

సమ్మె నోటీసు అందించిన కార్మిక సంఘాలు

బిల్టప్(కడప), న్యూస్‌టుడే : విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న ఒప్పంద, బయటి సేవల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తదితర సమస్యల పరిష్కారానికి విద్యుత్తు కార్మిక సంఘాలు సోమవారం అధికారులకు సమ్మె నోటీసులు అందించారు. యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో శంకరాపురంలోని విద్యుత్తు కార్యాలయం నుంచి విద్యుత్తు భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ట్రాన్స్‌కో చీఫ్ ఇంజినీరు, ఎస్పీడీసీఎల్ ఎస్ఈకి సమ్మె నోటీసులను అందించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ సెప్టెంబరు 30వ తేదీ తర్వాత సమ్మెలోకి వెళ్తామని చెప్పారు. కార్మికులందరినీ వయస్సు, విద్యార్హతతో సంబంధం లేకుండా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రమేష్, శ్రీనివాసులు, సురేష్‌బాబు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


ఎస్పీడీసీఎల్ ఎస్ఈకి వినతి ఇస్తున్న నాయకులు

53వ రోజుకు ఉక్కు దీక్షలు

బిల్టప్(కడప), న్యూస్‌టుడే : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కడప కోటిరెడ్డికూడలిలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు సోమవారంతో 53వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను 13వ డివిజన్ కార్పొరేటర్ రామ్ లక్ష్మణ్‌రెడ్డి ప్రారంభించి మట్లాడారు. ఇన్ని రోజులుగా దీక్షలు చేస్తున్నా, అధికార పక్ష నాయకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా రాయలసీమలోని అన్ని జిల్లాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజాగ్రహాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో రాకపా నాయకులు శంకరయ్య, గుర్రమ్మ, సుబ్రహ్మణ్యం, శేషమ్మ, సుబ్బమ్మ పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రామ్‌లక్ష్మణ్‌రెడ్డి

న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : అధికారులు న్యాయం పాటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు కోరారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయన జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించారు. సంబంధిత అధికారులకు బదలాయించి పరిష్కార మార్గం చూపాలని కోరారు. ప్రజల ఆశలను వమ్ముచేయకుండా సత్వరమే పరిష్కరించేలా చూడాలన్నారు. ఆ సమస్య మీ పరిధిలోనికి రాకపోతే సంబంధిత అధికారులకు బదలాయించి ఆ విషయాలను వారికి తెలియజెప్పాలని కోరారు. అంతకు ముందు ఆయన అధికారులకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో జేసీ-2 శివారెడ్డి, ప్రత్యేక కలెక్టర్ నాగేశ్వరరావు, డీఆర్వో నరసింహారావు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, సర్వే ఏడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ బాబూరావు

బి.మఠం చేరుకున్న బీసీ రాజకీయ సంకల్ప యాత్ర

బ్రహ్మంగారిమఠం(మైదుకూరు), న్యూస్‌టుడే : బీసీ నాయకులు చేపట్టిన రాజకీయ సంకల్ప యాత్ర సోమవారం బ్రహ్మంగారిమఠం మండలం చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ బీసీ మహాసభ రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక బీసీ నాయకులు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద తమ డిమాండ్లను వినిపిస్తూ నినాదాలు చేశారు. చట్టసభల్లో, పదోన్నతుల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఉప ప్రణాళికలను అమలు చేయాలని, బీసీల్లోకి ఇతర కులాలను చేర్చవద్దంటూ డిమాండు చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు నరసింహులు, శాలివాహన సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, బీసీ మహాసభ యువజన నాయకులు కత్తి రామసుబ్బయ్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీసీ నాయకులు

బాలల ఆరోగ్య రక్ష.. ఎందుకీ శిక్ష

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైద్య సేవలు అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి దోహదపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం నీరుగారుతోంది. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నీ కార్డులో నమోదు చేసి ముందులు ఇవ్వాలి. పని ఒత్తిడంటూ వైద్య సిబ్బంది పాఠశాలలను తిరిగి చూడని పరిస్థితులే దర్శనిమిస్తున్నాయి. ఫలితంగా విద్యార్థులు దంతాలు, కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఉద్దేశం ఘనంగా ఉంది. ఆచరణకు అల్లంత దూరంలో నిలిచిపోతోంది. విద్యార్థికి ఏ మాత్రం అనారోగ్యంగా ఉన్నా ఉపాధ్యాయులు ఆసుపత్రులకు పరుగులు తీయాల్సి వస్తుంది.


విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే

- పని ఒత్తిడంటూ తిరిగి చూడని వైద్య సిబ్బంది
- అనారోగ్యం వస్తే..ఆసుపత్రే గతి
- జిల్లాలో సుమారు 4.20 లక్షల మంది విద్యార్థులకు అందని వైద్యం

★ జిల్లాలో అన్నీ యాజమాన్యాలు కలిపి 4,455 పాఠశాలలు ఉన్నాయి.

★ వీటిలో ఉన్న మొత్తం విద్యార్థులు	:	4,20,756
★ ప్రభుత్వ పాఠశాలలు	:	3,273
★ వీటిలో ఉన్న విద్యార్థులు	:	2,18,221
★ ఎయిడెడ్ పాఠశాలలు	:	136
★ వీటిలో ఉన్న విద్యార్థులు	:	15,986
★ ప్రైవేట్ పాఠశాలలు	:	1,048
★ వీటిలో ఉన్న విద్యార్థులు	:	1,86,459

ప్రైవేటు పాఠశాలలకు లేని ఆరోగ్య భద్రత సౌకర్యం ప్రభుత్వ బడుల విద్యార్థులకు ఏర్పాటైంది. అదే జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం. ఈ పథకం నిర్వహణకు ప్రత్యేకంగా వైద్యులను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో నిర్ణయం తీసుకున్నాయి. అయితే గతేడాది, ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభించి మూడు నెలలు అవుతున్నా జిల్లాకు ఇప్పటికీ జవహర్ బాల ఆరోగ్య రక్ష పత్రాలు అందలేదు. బాలల రక్ష ప్రారంభంపై ఎలాంటి ఆదేశాలు అందలేదని ఆశాఖ అధికారులు అంటున్నారు. అప్పటి వరకు ఆయా మండలాలోని వైద్యులు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఈ పథకం అమలు బాధ్యత వహించాల్సి వస్తోంది. ఈ పథకం ద్వారా ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించుకుని, అవసరమైన వైద్య సేవలు అందించే వీలుంటుంది. వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు. ఇందుకు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బందిని బాధ్యులుగా చేశారు. అందుకు రూ.కోట్లు వెచ్చిస్తున్నారు. అయితే వైద్య సిబ్బందకి తీరిక ఉండడడంలేదు. పాఠశాలకు వెళ్లి వందల మంది విద్యార్థులకు అన్ని పరీక్షలు చేసి, వారికి ఇచ్చిన కార్డులను భర్తీ చేసేందుకు తీరిక ఎక్కడని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అందుకే పాఠశాలలో విద్యార్థికి సమస్య వచ్చినా ఉపాధ్యాయులకు చెమటలు పట్టేస్తాయి. వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతారు. ఇదీ కడప జిల్లాలో జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం అమలు తీరు...

పథకం ఇలా..

ప్రభుత్వ బడిలో చదివే ఒకటో తరగతి విద్యార్థికి కూడా తప్పనిసరిగా ఆరోగ్య ప్రగతి కార్డు ఇవ్వాలి. దాంట్లో విద్యార్థి ఏటేటా ఆరోగ్య వివరాలను నమోదు చేయాలి. అంటే ప్రాథమిక పాఠశాల ఒకటో తరగతిలో చేరిన విద్యార్థికి ఐదేళ్ల కాలపరిమితి గల కార్డును జారీ చేస్తారు. అందులో విద్యార్థి పూర్తి వివరాలు, పాఠశాల, వైద్య సేవలు అందించాల్సిన ఆరోగ్యకర్త, వైద్య సిబ్బంది వివరాలు, రక్త గ్రూపు, వికలాంగులైతే ఆ వివరాలు ఉంటాయి. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి ఎత్తు, బరువులను నమోదు చేయాలి. దాంతో పాటు 20 అడుగుల దూరం నుంచి ఇ-చార్టులో ఉన్న చివరి రెండు వ్యాకాలు చదవగలగాలి. లేకుంటే దృష్టిలోపం ఉన్నట్లే.

వాస్తవానికి ఏం జరుగుతోందంటే..

ప్రతి వారం తమ పరిధిలోని ఉన్న పాఠశాలలకు వెళ్లాల్సిన ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది నెలకో, రెండు నెలలకో ఒకసారి పాఠశాలలకు వెళ్తున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడి వచ్చేస్తున్న వారు ఉన్నారు. కొందరు మాత్రమే విద్యార్థులను పరీక్షిస్తున్నారు. మరి కొందరు అనారోగ్యంగా కనిపించిన విద్యార్థులను వైద్య పరీక్షలు చేసి, మొక్కుబడిగా నమోదు చేస్తున్నారు. జిల్లాలో దృష్టిలోపం, వినికిడి లోపం రక్తహీనత, చర్మ సంబంధ వ్యాధులు గల పిల్లలు ఆందోళన కల్గించే స్థాయిలో ఉన్నారు. మూడేళ్ల కిందట వారి శాతం 4 ఉండగా. ప్రస్తుతం పదికి సమీపంలో ఉందని ఒక అంచనా.

విద్యార్థి ఆరోగ్యం అందరి బాధ్యత..

★ ఉపాధ్యాయులు తమ బడిలో ఉన్న విద్యార్థి వివరాలను క్రమబద్ధంగా ప్రగతి రికార్డులో నమోదు చేయించాలి. అలాగే విద్యార్థి తల్లిదండ్రులకు సూచనలు చేయాలి. పాఠశాలన ఆరోగ్య సిబ్బంది పరీక్ష చేసే వివరాలను కూడా తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయునిదే.

★ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు, సిబ్బంది తమ పరిధిలో ఉన్న ప్రతి పాఠశాలలో సంవత్సరానికి రెండు సార్లు ప్రత్యేక తనిఖీలు చేపట్టి, విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలి. ఆ మేరకు వారికి మందులు అందివ్వాలి. స్థానికంగా నయంకాని వ్యాధులను గుర్తిస్తే అవసరం మేరకు రిమ్స్‌కు కూడా తరలించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిదే. ఇందుకు వీలుగా ప్రతి మంగళవారాన్ని పాఠశాల ఆరోగ్య రెఫర్ దినంగా ప్రభుత్వ నిర్దేశించింది.

★ అన్నీ బాగానే ఉన్నా..బడిలో విద్యార్థికి అనారోగ్యం వాటిల్లితే...తగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రైవేట్ ఆసుపత్రికో ఉపాధ్యాయులే తీసుకువెళ్లి చికిత్స చేయిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లా వ్యాప్తంగా కోకొల్లలుగా ఉన్నాయి. ఉన్నత పాఠశాల విద్యార్థులు నేరుగానే ఆసుపత్రికి వెళ్లి తమ ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా మందులు పొందుతున్నారు. జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిని గమనించినా, విద్యార్థుల సంఖ్య కనీసం 20 శాతం ఉంటోంది.

★ ప్రగతి కార్డు కూడా ఆరోగ్య సూచనలు చేస్తోంది. ఉదయం, రాత్రి తప్పనిసరిగా దంతాలు తోముకోవాలని, గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్య వాతావరణం కల్పించుకోవాలని, మూతలు లేని, ఈగలు వాలే ఆహారం పదార్థాలు తినరాదని, రోజూ కనీసం 6 గంటలు పాటు నిద్ర అవసరమని నిర్దేశిస్తున్నారు. దీనిని విద్యార్థులకు తెలియజెప్పడంతో పాటు, తల్లిదండ్రులు కూడా దగ్గర ఉండి చేయిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

వైద్య పరీక్షలు చేస్తే బాగుంటుంది



గతేడాది, ఈ ఏడాది ఇప్పటి వరకు జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం కార్డులు మంజూరు కాలేదు. కొన్ని పాఠశాలలో పాతవి ఉన్నాయి. అయినా ఆయా ప్రామిక ఆరోగ్యకేంద్రం వైద్యులు పని ఒత్తిడి అంటు పాఠశాలలకు రావడంలేదు. కొన్ని పాఠశాలలకు ఏఎన్ఎంలు అప్పుడప్పుడు వస్తున్నారు. ఈ పథకం సక్రమంగా అమలు జరిగితే బాగుంటుంది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు. **-ఎం.పద్మజ, మండలవిద్యాశాఖాధికారి.ఓబులవారిపల్లె.**

అమలకు చర్యలు తీసుకుంటాం

ప్రతి పాఠశాలలో జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం అమలకు చర్యలు తీసుకుంటాం. ఈ పథకం పూర్తి స్థాయిలో అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ప్రత్యేక వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికీ ప్రత్యేక బృందాలు ప్రారంభం కాలేదు. పిల్లలకు సంబంధించిన రక్ష కార్డులు ముద్రణ జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది ఇంకా ప్రభుత్వం నుంచి రక్ష కార్డులు మంజూరుకాలేదు. ఆయా మండలాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బందితో చర్చించి ఈ పథకం అమలుకు కృషి చేస్తాం. **-డాక్టర్ లక్ష్మీకర్, జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం. జిల్లా కోర్డినేటర్**

ముగిసిన సహకార గృహనిర్మాణ సంఘం ఎన్నికలు

పులివెందుల, న్యూస్‌టుడే: స్థానిక బొగ్గుడుపల్లె సొసైటీ కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలలో 9 పాలకవర్గ స్థానాలకు సునందనరావు, రాజకుళ్లాయప్ప ప్యానల్, గురుప్రసాద్ ప్యానల్ అభ్యర్థులు పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయా ప్యానల్ అభ్యర్థులను గెలిపించేందుకు ఓటర్లు ఉదయం నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడ్డారు. ఈ మేరకు 142 ఓట్లు ఉండగా 128 ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం 3గంటల నుంచి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారి కొండారెడ్డి ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఓట్ల లెక్కింపులో సునందనరావు, రాజకుళ్లాయప్ప ప్యానల్ తరపున పోటీ చేసిన అభ్యర్థులు అన్నారెడ్డి వెంకటరెడ్డి 79 ఓట్లతో, కనికరమ్మ 76 ఓట్లతో, నాగ్లనాయక్ 78, పిచ్చయ్య 81, హేమశిఖరాలరెడ్డి 76, సునందనరావు 81, ప్రభాకర్ 78, రాజకుళ్లాయప్ప 79, వెంకటలక్షుమ్మ 74 ఓట్లతో ప్రత్యర్థి ప్యానల్ అభ్యర్థులపై గెలుపొందారు. గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి కొండారెడ్డి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

సునందనరావు, రాజకుళ్లాయప్ప ప్యానల్ గెలుపు

★ **ఆనందోత్సవాలు :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికల్లో గెలిచిన రాజకుళ్లాయప్ప, సునందనరావు ప్యానల్ వర్గీయులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. గెలిచిన అభ్యర్థులకు ఓటర్లు అభినందనలు తెలిపి సంబరాలు చేసుకున్నారు.


ఆనందోత్సాహంతో గెలుపొందిన ప్యానెల్ ప్రతినిధులు

సామాన్యుడు పోటీ చేసే అవకాశమేదీ?

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : నంద్యాల ఉపఎన్నికల్లో అధికార తెదేపా సామ, ధాన, భేద దండోపాయాలను ఉపయోగించడం, అధికార యంత్రాంగాన్ని తమకు అనుకూలంగా మలచుకుని డబ్బు పంపిణీ చేయడంతో విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికార ప్రతినిధి నీలి శ్రీనివాసరావు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పక్ష పార్టీని కట్టడి చేసిన పోలీసులు తెదేపాను అడ్డుకోలేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. ఈ ఉప ఎన్నికల్లో భూమా నాగిరెడ్డి కుటుంబం పట్ల సానుభూతి కూడా పనిచేసిందన్నారు. ఓటరు తీర్పును గౌరవిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలి

శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ బాబూజీ అట్టాడ పిలుపు

రాయచోటి, న్యూస్‌టుడే: మత సామరస్యానికి రాయచోటి ప్రతీకగా నిలవాలని జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడా పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో సోమవారం సాయంత్రం జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయచోటిలో శాంతి, మత సామరస్యానికి ఎన్నటికి లోటు ఉండకూడదన్నారు. ఇక్కడి ప్రజల మనోభావాలు, కలిసి మెలసి జీవించే స్వభావం తనకు ఎంతగానో నచ్చాయన్నారు. కేవలం పండగల సందర్భంగానే కాకుండా అన్ని వేళలలా ప్రజలు శాంతి యువతంగా ఉండాలన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. మంచి మిత్రులు కనిపిస్తే స్నేహభావంలో చేయి చేయి కలిపి ఐక్యత చాటుకునే వాళ్లమన్నారు. చరవాణిలు రావడంతో చేతులు కలుపుకునే అలవాటు దూరం కావడం మంచిది కాదన్నారు. పల్లెలు, పట్టణాలలో పండగ వాతావరణాన్ని మరిచిపోతున్నారని, అసలు పండగ వాతావరణాన్ని సృష్టించేందుకు పెద్దలు కృషి చేయాలన్నారు. సమాజంలో సంప్రదాయ విషయాలు తప్ప రెండో విషయాల జోలికి వెళ్లకూడదన్నారు. చిన్న పాటి సమస్య తలెత్తినా రాద్ధాంతం వరకు తీసుకెళ్లకూడదన్నారు. చట్టం అమలు చేసేందుకు పోలీసు శాఖ ఉందని చెప్పారు. కేవలం సమాచారం చేరవేసే వరకే ప్రజలు పరిమితం కావాలన్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలతో పోల్చితే రాయచోటికి ప్రత్యేకత ఉందన్నారు. నేటికి పట్టణ చరిత్ర గొప్పగా నిలిచేందుకు సామాజిక వర్గాలు, అన్ని మతాల వారు కలిసి మెలసి స్నేహంగా ఉండడమే కారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పటంలో రాయచోటి చూడగానే మత, శాంతికి మారుపేరుగా గుర్తు రావాలి తప్ప మరో విషయం కోసం గుర్తు రాకూడదన్నారు. ఇది నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు అభివృద్ధి కోసం ఐక్యతతో పని చేస్తామని మాట ఇవ్వాలన్నారు. పిల్లలకు చిన్న తనం నుంచే విలువలు నూరిపోయాలని చెప్పారు. భావి పౌరులుగా ఎదిగే పిల్లల భవిష్యత్తుపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని అందరి మనుసులు కూడా ఒక్కటిగానే ఉండేందుకు కృషి పెద్దలు కృషి చేయాలని సూచించారు. యూనిఫాం ధరించిన పోలీసుల కంటే సమాజంలో పెద్దలుగా ఉన్న వారు శాంతి కోసం ప్రయత్నం చేయాలన్నారు. యువత సమయాన్ని వృథా చేయకుండా సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. రాయచోటి మంచి పట్టణంగా గుర్తిండిపోయేలా కృషి చేస్తామని స్థానికుల నుంచి మాట తీసుకున్నారు. ప్రతి ఒక్కరు వారి సంప్రదాయాలను గౌరవిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే అంశాలకు దూరంగా ఉండాలని ఓఎస్డీ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహకారం మరువలేనిదన్నారు. సుహృద్భావ వాతావరణంలో అన్నివర్గాలు, మతాల వారు పండుగలు జరుపుకోవాలని ఆయన కోరారు. చట్టపరిధిలోని అంశాలను పోలీసులు పరిగణలోకి తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూస్తారన్నారు. రాయచోటిలో వినాయక చవితి పండగలకు కొన్ని ప్రాంతాలలో హిందు-ముస్లిం పిల్లలు కలిసి మెలసి ఉత్సవాలు జరుపుకోవడం తమ దృష్టికి వచ్చిందని పట్టణ సీఐ డి.మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో పట్టణంలో హిందు-ముస్లిం సోదరుల ఐక్యత, సర్వమతాలు ఒక్కటేనన్న భావనలను గురించి ప్రముఖ వైద్యులు డాక్టరు కె.బయారెడ్డి, విరామ ఈఈ ఫజుల్‌ఇలాహీ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్‌కుమార్, రియాజ్, అవయవదాన కమిటీ అధ్యక్షుడు కొత్త సుదర్శన్, రోటరీ క్లబ్ నాయకులు కృష్ణదేవరాయలు, మానవత నాయకుడు శివగంగిరెడ్డి, కౌన్సిలర్ దశరథరామిరెడ్డి, వీఆర్ విద్యా సంస్థల డైరెక్టరు వెంకట్రామిరెడ్డిలు పూసగుచ్చారు. సమావేశంలో ఉపతహసీల్దారు సుదర్శన్,యూసూఫ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కుసుమాకర్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గాజుల ఖాదర్‌బాషా, ఇర్షాద్, ఇరు వర్గాల మత పెద్దలు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.




హాజరైన హిందు-ముస్లిం సోదరులు.. సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ

నకిలీలకు చెక్.. నకళ్లకు ఝలక్!

* జిల్లాలో అక్రమ భూబాగోతాల కట్టడికి యత్నం
* పటిష్ఠ భద్రతతో కూడిన ధ్రువపత్రాల మంజూరుకు సన్నద్ధం
* ఆరు ప్రత్యేక ఫీచర్లతో కట్టుదిట్టం.. 5 వేల మందికి పంపిణీ
* మలివిడతలో పాత పట్టాలనూ మార్చే దిశగా సన్నాహాలు

కడప, ఈనాడు : నకిలీ పట్టాలకు చెక్ పెట్టే దిశగా అధికార యంత్రాంగం సిద్ధమైంది.. నకళ్లకు ఝలక్ ఇచ్చే దిశగా ఉన్నతవర్గాలు సమాయత్తమయ్యాయి.. ఆరు ప్రత్యేక ఫీచర్లు, అందులోనూ మూడు కేవలం కొన్ని అధునాతన పరికరాల పరీక్షలోనే కనిపించేలా పత్రాల రూపకల్పన చేశారు. జిల్లాలో అక్రమ భూబాగోతాలు అడుగడుగునా కనిపిస్తున్నాయి. అడ్డదిడ్డంగా ప్రభుత్వ భూముల్లో పాగా వేయడం నుంచి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి రాజకీయం చేయడం వరకు అనేక రీతుల్లో తలపండిపోయారు. ఓ దశలో అటవీ భూములపైనా కన్నేశారు. ఒంటిమిట్ట నుంచి కాశినాయన వరకు అనేక మండలాల్లో ఇదే పరిస్థితి. సాగు, పోరంబోకు భూములకు సంబంధించిన సమస్య మాత్రమే. నివాస స్థలాల పరంగా అయితే సంగతి సరేసరి.. ఓ వ్యక్తి పేరుతో పత్రాలు, స్థలం ఉంటే.. అతనికి తెలియకుండానే తప్పుడు పత్రాలు సృష్టించి వేరే వ్యక్తుల పేర్లతో రికార్డులు మార్చేసిన ఉదంతాలు కోకొల్లలు. చివరకు ప్రభుత్వ భూములూ ఇందులో అతీతం కాలేదు. పుర, నగరపాలిక స్థలాలు కూడా కబ్జాల కోరల్లో చిక్కగా.. పేదల పేరు చెప్పి 'పెద్దలు' పట్టాలు దక్కించుకున్న ఉదంతాలు ఉన్నాయి. ఈ మొత్తం సమస్యలకు చెక్‌పెట్టే దిశగా జిల్లా అధికారులు దృష్టి సారించారు. నివేశన స్థల పట్టాల మంజూరులో ఈ సరికొత్త ఆవిష్కరణలకు తెరతీసింది.



హైటెక్ సొబుగులతో ఉన్న పట్టా పత్రం ఇదే.. నకలు తీస్తే ఇట్టే తెలిసిపోతుంది

ఆరు ప్రత్యేక ఫీచర్లు...

ప్రస్తుతం నివేశన స్థలాల పట్టాల పరంగా అధికారులు కొత్త విధానాన్ని రూపొందించారు. పట్టా పైభాగంలో హాలోగ్రామ్ కనిపిస్తుంది. పత్రం వెనుక వైపు పక్కాగా బార్‌కోడ్ ఉంటుంది. ఒక్కో కోడ్‌కు ఒక్కో రకమైన వివరాలు పొందుపరిచి ఉంటాయి. మరో నాలుగు ఫీచర్లు పత్రం అంతర్గతరంగా నిక్షిప్తమై ఉంటాయి. నకిలీ పత్రం తీసిన వెంటనే అందులో కుడివైపున 'కాపీ' అని ఆంగ్లంలో అక్షరాలు దర్శనమిస్తాయి. అంటే ఇక్కడ ఒరిజినల్ పత్రం కాకుండా నకిలీ చేయాలనుకుంటే ఆటలు సాగవు. మరో మూడు ఫీచర్లు అంతర్లీనంగా ఉంటాయి. ప్రత్యేక పరికరాల ద్వారా వీటిని గమనించవచ్చు. ప్రస్తుతం ఈ తరహాలో 5 వేల వరకు కొత్త పట్టాలను పంపిణీ చేయనున్నారు. తద్వారా అక్రమాలకు చెక్ పెట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. తొలి విడత ఫలితాలు.. అందులో లోటుపాట్లు అధ్యయనం చేసిన అనంతరం మలివిడతపై దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు 'ఈనాడు'తో మాట్లాడుతూ అక్రమాలను కట్టడి చేసేందుకు ఆధునిక పద్ధతిలో పట్టాల మంజూరుకు సన్నద్ధమైనట్లు చెప్పారు. ఆరు ప్రత్యేక ఫీచర్లు ఉన్న వీటిని నకిలీలుగా మార్చడం కుదరదన్నారు. కడప జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రస్తుతం అమలు చేస్తున్నామన్న స్పష్టం చేశారు.

అభివృద్ధే తెదేపాను గెలిపించింది



ఎన్టీఆర్ కూడలిలో సంబరాలు చేస్తున్న తెదేపా నాయకులు

అరవిందనగర్, (కడప), న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాల ప్రజలు తెదేపాకు బ్రహ్మరథం పట్టారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి అన్నారు. కడపలో సోమవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్రపంచం మెచ్చే విధంగా యావత్తు సీఎం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రశంసలు కురిపిస్తుంటే ప్రతిపక్ష నాయకులు మాత్రం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఏకంగా 13 రోజులు నంద్యాలలో తిష్టవేసిన ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డికి ప్రజలుసరైన రీతిలో బుద్ధిచెబుతూ తెదేపాకు పట్టం కట్టారన్నారు. జగన్ చెప్పినట్లుగానే ధర్మం గెలిచిందని, రానున్న రోజుల్లో కూడా సీఎం చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పడ్తారన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యలు, దురుసు మాటలను చూసిన నంద్యాల ప్రజలు అసహ్యించుకుని తెదేపాకు అఖండ మెజారిటీతో విజయాన్ని అందించారని స్పష్టం చేశారు.

అంబరాన్ని అంటిన సంబరాలు : కడప ఎన్టీఆర్ కూడలిలో తెదేపా నాయకులు సంబరాలు చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన వేడుకల్లో అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. బాణ సంచా కాల్చి డప్పులతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, పీరయ్య, జిలానీ, సుభాన్‌బాషా, గోపిశెట్టి నాగరాజు, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మండలంలో ప్రగతి సాధించాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : కడప జిల్లా అంతా అభివృద్ధి సాధించాలంటే ప్రతి మండలంలో పగతి సాధించాలని కలెక్టర్ బాబూరావు సూచించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి సోమవారం ఆయన క్షేత్రస్థాయి అధికారులతో దృశ్యమాధ్యమంలో సమీక్ష చేశారు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతి అధికారి పనితీరుపై గ్రేడింగ్ ఇస్తున్నారని ఇందులో సీ గ్రేడు వస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే వనం మనంలోనూ, గృహనిర్మాణ రంగంలో వెనుకబడి ఉన్నామని ఇందుకోసం ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఫారం పాండ్స్ నిర్మాణంలో కడప జిల్లా ముందుందని, అదే పద్ధతిలో ఇతర రంగాల్లో కూడా ముందుకు పయనించాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల అంశంపై మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష చేస్తామని, అందరూ హాజరుకావాలని ఆదేశించారు. మరుగుదొడ్ల అంశంపై ఈనెల 31న మండలస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్, ఇతర అధికారులు సీఎం దృశ్యమాధ్యమ సమీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వివిధశాఖల అధికారులు నరసింహారావు, తిప్పేస్వామి, ప్రసాద్, నాగేశ్వర్రావు, రామచంద్రారెడ్డి, శ్రీలక్ష్మి, సుబ్రహ్మణ్యం, మమత, ఖాదర్‌బాషా తదితరులు హాజరయ్యారు.



సమావేశంలో కలెక్టర్ బాబూరావు తదితరులు